
Volume IV - Issue III
March 2021

# విద్యార్ధి వెలుగు



# ప్రేషితునిగా సాగిపో...

# కర్తవ్యం



"సర్వసృష్టికి వెళ్ళి సువార్త ప్రకటించుడి" అనేది దేవుని ఆజ్ఞ. ఆ గొప్ప దైవాజ్ఞను మనందరి జీవితాలలో ఎలా నెరవేర్చాలో తెలుసుకొని ఆ ప్రకారం జీవించడం మన బాధ్యత. యు.ఇ.యస్.ఐ 'నాలుగవ లక్ష్యం' ఉద్దేశ్యం కూడా ఇదే.

దేవుని పరిచర్య అంటే కేవలం కొద్దిమంది పూర్తికాల సేవకుల పరిచర్య అనుకుంటారు. కాని దేవుని పనిలో మనందరికి బాధ్యత ఉంది. విద్యార్థులుగా, గ్రాడ్యుయేట్స్‌గా, స్టాఫ్‌గా మనందరిని దేవుడు తన పరిచర్యలో పాలిభాగస్తులను చేసాడు.

నూతన నిబంధనలో రక్షింపబడిన ప్రతి విశ్వాసి దేవుడిచ్చిన పనిలో, దేవుని యాజకులుగా ఉండాలని వ్రాయబడింది.

"అయితే మీరు చీకటిలోనుండి ఆశ్చర్యకరమైన తన వెలుగులోనికి మిమ్మును పిలిచిన వాని గుణాతిశయములను ప్రచురముచేయు నిమిత్తము, ఏర్పరచబడిన వంశమును, రాజులైన యాజకసమూహమును, పరిశుద్ధ జనమును, దేవుని సొత్తయిన ప్రజలునై యున్నారు" (1 పేతురు 2:9).

"ఆయన మనలను తన తండ్రియగు దేవునికి ఒక రాజ్యముగాను యాజకులనుగాను జేసెను" (ప్రకటన 1:6). గనుక మనం దేవుని సంకల్పాలను గ్రహించి ఆయన విశ్వవ్యాప్తమైన పరిచర్యలో మన బాధ్యతలను గుర్తించి నెరవేర్చాలి.

యెషయా భక్తుడు దర్శనంలో ప్రభువు స్వరాన్ని విన్నాడు. "నేను ఎవని పంపెదను? మా నిమిత్తము ఎవడు పోవునని ప్రభువు సెలవియ్యగా వింటిని. అంతట నేను– చిత్తగించుము నేనున్నాను నన్ను పంపుమని" చెప్పాడు. దేవుని చిత్తానికి లోబడ్డాడు. ఆయన కోసం ప్రవక్తగా ప్రకటించాడు, జీవించాడు.

నశించిపోతున్న విద్యార్థుల కోసం క్రీస్తు ప్రభువు హృదయ స్పందనను వినగలుగుచున్నామా? యువత మీడియా ప్రభావంలో చితికి పోతున్నారు. వారి కోసం మనం భారంతో ప్రార్థించాలి. ప్రతి విశ్వాసి తన తన వంతు కర్తవ్యాన్ని, బాధ్యతలను పరిశుద్ధాత్మ సహాయంతో గుర్తెరిగి వాటిని నెరవేర్చాలి.

తిమోతిని పౌలు తీర్చిదిద్దినట్లు, ప్రతి గ్రాడ్యుయేటు ఒక్కొ విద్యార్థిని క్యాంపస్‌లో మంచి సాక్షిగా ఉండునట్లు తీర్చిదిద్దాలి. దేవుని సంకల్పంలో విద్యార్థి తన కర్తవ్యాన్ని గుర్తించేటట్లు సీనియర్ గ్రాడ్యుయేట్లు సహాయపడాలి. ఆయన సంకల్పాలను నెరవేర్చునట్లుగా నడుంబిగించుదాం. దేవుని సంకల్పములు మన జీవితంలో నెరవేరును గాక! ఆమెన్!

– రాజేష్ దాసరి,
స్టేట్ సెక్రెటరీ (డిసిగ్నేట్),
యు.ఇ.యస్.ఐ–టియస్

MARCH 2021
VIDYARTHI VELUGU
A publication of the UESI-TS Publication Trust

# విషయ సూచిక

| | |
|---|---|
| Connecting the Dots | 4 |
| ప్రేషిత సేవలో విద్యార్థి పాత్ర | 7 |
| Opportunities in Missions | 10 |
| Student Volunteer Program (SVP) | 14 |
| Misconceptions on Missions | 16 |
| యోనా | 18 |
| కుటుంబంలో ఆర్థిక నిర్వహణ | 23 |
| Jogipet | 26 |
| యు.ఇ.యస్.ఐ లో విరిసిన కమలం | 28 |
| ప్రేమకు కొలబద్ద | 30 |

## EDITORIAL BOARD

Editor and Publisher:
Mr. Sudhir Kumar Gaddam, Hyderabad.
Managing Editor:
Mr.K.John Bhushanam, Hyderabad.
Litt. Dept. Secretary: Mr.Nani Babu, Hyderabad.
**Members:**
Dr. Mercy Sujatha, Hyderabad.
Mrs. Ruth Vinay, Rangareddy.
Mr. Michael Fernandez, Hyderabad.
Mr. Simon, Hyderabad.
Mr. Enoch.Y., Khammam.

## UESI-TS Account Details

Name - UESI-TS
Bank - State Bank of India
A/C No - **35233350086**
Branch - Barkatpura, Hyderabad
IFSC code - SBIN0007641
Kindly inform the office after depositing amount to Ph. 7386598974

## VV & LITERATURE Account Details

Name - UESI PUBLICATION TRUST
Bank - Canara Bank
A/C No - **0624101037187**
Branch - East Maredpally, Secunderabad
IFSC code - CNRB0000624
Kindly inform the office after depositing amount to Ph. 9491595765

**Note:** This account is only for VV & Literature purchases

Themes for

**Apr'21 : Finding the Right Fit**
**May'21 : Church**

**Note: Please send your write-ups on or before 15th of every month to editorvv2018@gmail.com**

## పాఠకుల స్పందన....

ప్రియమైన విద్యార్థి వెలుగు పాఠకులకు మనవి. ప్రతినెల వివిలో వచ్చే ఆర్టికల్స్ మీద మీ సూచనలను, నేర్చుకున్న విషయాలు **పాఠకుల స్పందన....** కు editorvv2018@gmail.com లేక 9491595765 (వాట్సాప్) ద్వారా పంపించగలరు



“You can not connect the dots looking forward, you can only connect them looking backward

- Steve Jobs

వాక్యానుసారం

# CONNECTING THE DOTS

- GADDAM SUDHIR KUMAR

**An average** EU student who has attended one day retreat on the fourth aim of UESI, can easily refer to Jesus final commission to his disciples as the Biblical basis for mission. This great commission which is recorded in Mathew 28:18-20vv is sandwiched between the power of God as in verse 18 and the presence of God as in verse 20. Jesus said ‘All *authority in heaven and on earth has been given to me” and surely I am with you always, to the end of the age” and therefore go and make disciples of all nations.*

**But** interestingly, the Gospels are written very late that is after the church was born and after the mission activity progressed as recorded in the book of Acts. So, the first century Christians were not aware of Jesus final commission but were unknowingly fulfilling it by rapidly spreading the gospel across Asia and Europe and to the far ends. They understood the big picture of God’s story and not just the final commission.

**Christopher Wright** has rightly said that for every topic in the Bible we can find the Biblical basis while the whole Bible is the product of God’s mission, in other words we can say that Biblical basis for missions is found on every page of the Bible.

So, like a traveler who lost the way we will explore the big picture of word “missions”. As we journey through the scriptures, we will pause at every milestone and understand the text in all its splendor and try to connect these dots or milestones to one big picture of God’s grand story.

**First,** we will look at the first Christian council which met at Jerusalem to

> **"Jesus joined their journey and started connecting the dots and reinforced their faith**

discuss about church growth and the challenges it is facing regarding inclusion of Gentiles into the body of Christ. Dr. Luke records the narrative in a wonderful way that attracts curiosity to the readers and is recorded in Acts15th chapter.

**Simon Peter**, the pillar of the NT church spoke first as usual and talked about the outpouring of Holy Spirit on Gentiles too. **Paul and Barnabas** gave testimony of signs and wonders God did among Gentiles and the whole assembly was silent listening to them. But **James** stood up and spoke about the real crux of God's mission, the big picture which was driving these Apostles in reaching to the Gentiles.

**James connected** these milestones to the words of Prophet Amos as recorded in 9th chapter, who prophesied some 700 years before the birth of the Church "After *this I will return and rebuild David's fallen tent, its ruins I will rebuild, and I will restore it, that the rest of mankind may seek the Lord, even all the Gentiles who bear my name. Say the Lord, who does these things, things know from long ago."*

**The acts of God** which are happening among Gentiles as testified by Peter, Paul and Barnabas are in agreement with the words of the prophets spoken long ago. These finest Apostles are not just quoting the final commission of Jesus but are familiar with all scriptures.

**Second,** we will look at the Lord himself who talked with two disciples who are going down to their village deeply disappointed about the death of Jesus Christ and the missing of his body. This dramatic incident happened on the first resurrection day and was recorded in Luke 24.

**Jesus joined their** journey and started connecting the dots and reinforced their faith by explaining to them beginning with Moses and all the prophets and about what they said about himself regarding his suffering, death and Resurrection. When Jesus opened their eyes, they recognized him and testified that their hearts were burning within them as Jesus opened the scriptures to them on the road to Emmaus. They immediately returned to Jerusalem and testified to many about the risen Lord, as the only hope to all mankind.

**Third,** we will look at the few prophecies of Isaiah regarding the blessing of Gentiles as fulfilled in the life and ministry of Jesus. The five servant songs as recorded in Isaiah 42,49,50,53,60 speak volumes about the mission of Jesus Christ in reaching to all nations. In 42 he says "I will keep you and make you to be a covenant for the people and a light for the Gentiles". In 49 he says "I will also make you a light

for Gentiles, that my salvation may reach to the ends of the earth". These prophecies were fulfilled in Jesus as he reached out few Gentiles during his ministry and to all nations through his death and resurrection.

**Interesting Apostle Paul** also quotes the same verses when Jews refused to listen to him and heaped abuse on him during his first missionary journey in Pisidian Antioch as recorded in Acts 13: 46-48vv. Paul and Barnabas turned to the Gentiles since Jews rejected the Word and Paul quotes the prophecy of Isiah "I have made you a light for the Gentiles, that you may bring salvation to the ends of the earth." When the Gentiles heard about that, they were glad and honored the Word of the Lord and all who were appointed for eternal life believed.

**Finally,** we look at the concept of blessing all nations and the salvation to the ends of the earth. God calling Abraham is a significant milestone in blessing of all nations. God has wiped out the human race from the face of the earth as every inclination of the thoughts of the human heart was only evil all the time. He regretted that he made human beings.

**But Noah found** favor in the eyes of the Lord. God who is a God of blessing wanted once again to bless all nations and he found Abraham to fulfill his plans. The word blessing is repeated many a times in the calling of Abraham as recorded in Genesis 12:1-4vv and God promised Abraham that through him all the nations will be blessed. The nations born out of Abraham, that is Israel will be a blessing to all nations. God made a covenant with Abraham and he is faithful to his covenant. Though Abraham and his descendants failed repeatedly, God kept his word and finally through his begotten son, our Lord Jesus Christ, God fulfilled his promise of blessing all Nations.

**As we try to connect** these milestones there emerges a beautiful story line of God's mission in this world. This story line is exciting and enriching. It talks about God's creation which was marred by the disobedience of first man and how sin entered the world and it eventually led mankind into bondage. It talks about God's idea of redemption which was not a afterthought but in his foreknowledge God planned and purposed.

**Blessing started** by calling and sending Abraham to be a blessing to all nations. God kept his promise by exhorting the nation of Israel and Judah through his prophets. Finally, through our Lord Jesus, God has taken away the sin of human beings and united all Jews and Gentiles by making them as one body.

**History is now** heading for a great and grand climax, new heavens and new earth. It shows that the God's spirit is moving with a definite purpose. All the prophets testified about the same and Apostles were martyred for their faith and teachings. Our mission is nothing less than participating with God in this grand story until he brings it to its guaranteed climax. **As UESI we have a role to play in this grand story and shall we allow God to connect our dots? •**

---

**Gaddam Sudhir Kumar**, State Secretary and Editor, Vidyarthi Velugu, UESI -TS




– కార్తీక్

## దేవుని పిలుపుకు కట్టుబడి ఉంటే...

నా పేరు కార్తీక్, విజయవాడలో పుట్టి పెరిగాను. నేను క్రైస్తవేతర కుటుంబం నుండి వచ్చాను. నా మెట్రిక్యులేషన్ తర్వాత దేవుని ప్రణాళికలో భాగంగా విజయవాడ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నందు డిప్లొమాలో చేరాను. ఆ మూడు సం॥రాల కోర్సు వ్యవధిలో, నా స్నేహితుడు రమేష్ వ్యక్తిగత సౌవార్తీకరణ ద్వారా సువార్తతో పాటు బైబిల్ కథలను మరియు బైబిల్‌ను ఎలా అధ్యయనం చేయాలో వివరించాడు. డిప్లొమా తరువాత, బాపట్ల ఇంజినిరింగ్ కళాశాల నందు బి.టెక్‌లో చేరాను. నా స్నేహితుడు రమేష్, నన్ను బాపట్ల ఇ.యుకు పరిచయం చేసాడు. అక్కడ నేను ఇవాంజలిస్టిక్ క్యాంపుకు హాజరయ్యాను. అందులో యేసుక్రీస్తును నా స్వంత రక్షకునిగా అంగీకరించాను. బాపట్ల విద్యార్థులు, గ్రాడ్యుయేట్లు బైబిలు స్టడీస్, మంత్లీ ప్రేయర్స్, ఔట్‌రీచ్ స్థలాలకు, క్యాంపులకు రమ్మని నన్ను ప్రోత్సహించారు. అంతేకాకుండా, ఆత్మీయంగా ఎదగడానికి, చదువులో రాణించడానికి ఎంతో సహాయపడ్డారు.

బి.టెక్ చివరి సంవత్సరంలో టి.సి.యస్ (TCS)కు సెలక్ట్ అయ్యాను, కాని నా కెరీర్‌ను కోర్ బ్రాంచ్‌లో కొనసాగించాలను కోవడంతో దేవుని నడిపింపు కొరకు ప్రార్థించాను. ఒక రోజు మా ఇ.యు లో వన్డే మిషన్ రిట్రీట్ జరిగినప్పుడు, నార్త్ ఇండియాలో పరిచర్య అవసరం గురించి తెలుసుకున్నాను. స్థానిక సీనియర్ స్టూడెంట్స్, గ్రాడ్యుయేట్స్ నార్త్ ఇండియాలో పరిచర్య చేసే అవకాశాల గురించి విద్యార్థులందరినీ ప్రోత్సహించడంతో భారంగా ప్రార్థించాను.

బాపట్ల ఇంజీనిరింగ్ కళాశాల నుండి సహకారం మరియు

ప్రోత్సహం లభించడంతో, నేను గేట్ పరీక్షకు సిద్ధపడ్డాను. దేవుని దయవలన నాకు మంచి ర్యాంక్ వచ్చింది. ఐఐటి, యన్ఐటిలలో చేరే అవకాశం రావడంతో ఐఐటి చెన్నై మరియు ఐఐటి రూర్కీకు దరఖాస్తు చేసాను. రెండింటిలో చేరడానికి అవకాశం వచ్చింది.

సీనియర్ స్టూడెంట్స్, గ్రాడ్యుయేట్లు నార్త్ ఇండియా వెళ్ళడానికి నన్ను ప్రోత్సహించారు. దేవుని దయ వలన ఐఐటి రూర్కీలో సీటు వచ్చింది. అక్కడి ఐఐటిలో ఉన్న ఇ.యు కూడా అంకితభావం కలిగిన విద్యార్థుల కోసం ప్రార్థిస్తోంది. నేను ఇక్కడ చెప్పదలచిన విషయం ఏమిటంటే, "మీరు దేవుని పిలుపుకు కట్టుబడి ఉంటే, దేవుడు స్పష్టమైన మార్గాన్ని చూపిస్తాడు".

ఆశ్చర్యమేమిటంటే, దేవుడు పరిచర్య కోసం మంచి సహవాసాన్ని, మార్గాన్ని సిద్ధం చేశాడు. నా స్నేహితుడు రమేష్ కూడా అదే కళాశాలలో చేరడంతో, దేవుని ప్రేషిత సేవలో మేము కలిసి పనిచేశాం. అక్కడ నేను చదువుకు, పరిచర్యకు తగిన సమయం ఎలా ఇవ్వాలో నేర్చుకున్నాను.

యు.ఇ.యస్.ఐ అనేది "విద్యార్థుల చొరవతో చేయబడే పరిచర్య కాబట్టి, వారు ప్రేషిత సేవను ముందుండి నడిపించవలసిన వారైయున్నారు".

నేను కొన్ని విషయాలను మీతో పంచుకుంటాను.

## మిషనరీ విద్యార్థి అంటే ఎవరు?

విభిన్న సాంస్కృతిక పరిస్థితుల నేపథ్యంలో ఉన్నత చదువుల నిమిత్తమే కాకుండా అన్‌రీచ్డ్ కళాశాలకు వెళ్ళి విద్యార్థి పరిచర్యను అభివృద్ధి చేయాలనే అంకితభావం కలిగిన వ్యక్తే మిషనరీ విద్యార్థి.

యు.ఇ.యస్.ఐ విషయానికి వస్తే, విద్యార్థి సాక్షి సమూహం లేని నార్త్ ఇండియాలోని అనేక యూనివర్సిటీల లోని ఒకదానిలో చేరడానికి చురుకైన ఇ.యు విద్యార్థి సవాలు చేయబడినప్పుడు, అతను/ఆమె ఒక ప్రొఫెషనల్ లేదా పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులో చేరి తమ జీవనశైలి, వ్యక్తిగత సౌవార్తీకరణ ద్వారా సాక్ష్యమిస్తూ విద్యార్థులను చేరుకోవచ్చు.

## అక్కడకు వెళ్లి పరిచర్య చేయడం సులభమేనా?

మానవ కోణంలో నుండి చూస్తే సాధ్యం కాదు. ఎందుకంటే, భాషా అవరోధాలు, సంస్కృతిలో తేడా, సహవాసం ఉండవచ్చు, ఉండకపోవచ్చు, కుటుంబ సమస్యలు మరియు భయం. ఇలా ఎన్నో... కానీ దేవునితో సమస్తం సాధ్యమే కనుక చాలా మంది పరిచర్యను చేయడానికి సాధ్యమైంది.

## మిషనరీ విద్యార్థులు ఈ విధానాన్ని ఎందుకు కలిగియుండాలి?

బైబిల్ ప్రకారం, ప్రేషిత సేవలో పాల్గొనాలని దేవుడు ఆజ్ఞాపించాడు. నార్త్ ఇండియాలోని కళాశాలల నుండి బయటకు వచ్చే విద్యార్థులు తమ విద్యార్థి జీవితంలో కనీసం ఒక్కసారైనా సువార్త విననివారు అనేకం. కాబట్టి యు.ఇ.యస్.ఐ ప్రేషిత సేవలో పాల్గొనడం తప్పనిసరి. ప్రస్తుతం, మత ఛాందసవాదం ఎక్కువగా ఉన్న చోట విద్యార్థుల పరిచయాలు లేకుండా స్టాఫ్ వర్కర్స్, గ్రాడ్యుయేట్స్ ఆ యూనివర్సిటీలలో, కళాశాలలోకి ప్రవేశించడం కష్టతరం.

నార్త్‌లో ఉన్న యూనివర్శిటీలు, కళాశాలలలోని అనేక కోర్సులలో చేరడానికి విద్యార్థులకు తగిన అర్హతలు లేవపోవడంతో ఆ కోర్సలలో ప్రవేశాలు లేవు. అదే సౌత్ ఇండియాలో చాలా పోటీతత్వం ఉంటుంది.

విద్యార్థులు చదువుకు తగ్గిన ప్రాధాన్యతనిచ్చి బాచిలర్స్, మాస్టర్స్ డిగ్రీలను పొందుకొనేటట్లు అల్ప సంఖ్యాకంలో ఉన్న స్థానిక సంఘాలు వారిని ప్రోత్సహించలేకపోతున్నాయి. ఫలితంగా, విద్యార్థుల పరిచయాలను అందించలేక పోతున్నాయి.

ఒక చురుకైన ఇ.యు విద్యార్థి బాచిలర్స్ డిగ్రీ చేస్తున్న రోజులలోనే బైబిల్ బోధనలపై పరిపక్వమైన అవగాహన, వ్యక్తిగత సౌవార్తీకరణ జీవనశైలిని కలిగి ఉండి ఆ యూనివర్శిటీలు లేదా కళాశాలలో మాస్టర్స్ డిగ్రీని అభ్యసించడానికి చేరితే పై సమస్యలకు పరిష్కారం లభిస్తుంది.

మిషనరీ విద్యార్థి దేవుని వెదికే వ్యక్తికి, ఓపెన్ హోమ్‌కు మధ్య లింక్ వంటివాడు. విద్యార్థిగా సంస్కృతిని అర్థం చేసుకోవడం, భాష నేర్చుకోవడం చాలా సులభం.

## మిషనరీ విద్యార్థుల గురించి బైబిల్ ఏమి చెబుతుంది?

మనకు బైబిల్లో పెద్దగా ఉదాహరణలు లేవు. కాని పాత నిబంధనలో ఒక ఉదాహరణను చూడవచ్చు, దానియేలు, అతని స్నేహితులు హనన్యా, మిషాయేలు మరియు అజర్యాలను దేవుడు బబులోను రాజైన నెబుకద్నెజరు రాజ్యంలోకి తీసుకువచ్చాడు. (దానియేలు 1:4 – 6). వారు మిషనరీ విద్యార్థులు. ఆ రాజ్యంతో బానిసలుగా ఉన్నప్పటికీ బబులోను భాషను, సాహిత్యాన్ని నేర్చుకున్నారు. దేవుని వాక్యానికి అనుగుణంగా జీవించి, దేవుని ప్రజలకు సహాయం చేసారు. వారు రాజుల యెదుట కూడా సాక్ష్యమిచ్చారు, (దానియేలు 2:47, 3:28, 4:9, 6:16, 19–23). అన్ని దేశాలకు, అన్ని ప్రజల సమూహాలకు (విద్యార్థుల సమూహం) సువార్తను ప్రకటించి గొప్ప ఆజ్ఞను నెరవేర్చాలంటే, అన్ని కళాశాలలు, యూనివర్శిటీ లలో సాక్ష్యమిచ్చేవారు అవసరం.

## మిషనరీ విద్యార్థికి ఏ లక్షణాలు ఉండాలి?

1. దేవుడు తనను పిలిచాడని బలమైన నమ్మకం ఉండాలి.
2. మిషనరీ విద్యార్థి చెరువును (స్థలం/కళాశాలను), చేపలను (విద్యార్థులను) ప్రేమించాలి.
3. మీరు చదువులో మంచిగా రాణించాలి. మీ చదువు పరిచర్య చేయుటకు గొప్ప వనరు.
4. మిషనరీ విద్యార్థికి బలమైన ప్రార్థన జీవితం కలిగియుండాలి. ఆయా స్థలాలలో బైబిల్ స్టడీస్, ప్రేయర్ సెల్స్‌ను ప్రారంభించాలనే కోరిక కలిగియుండాలి.
5. మిమ్ములను పంపిన లేక స్వీకరించిన ఇ.యు/ ఇ.జియఫ్‌ల మీద కాక దేవునిపై మాత్రమే ఆధారపడాలి.
6. బైబిల్ పరిజ్ఞానం, పిబిఎస్, సౌవార్తీకరణ పద్ధతులు, శిష్యరికం, స్థానిక సంఘాలతో కలిసి పనిచేయడం, ఔట్‌రీచ్ పద్ధతులు మరియు వివిధ పరిచర్య విధానాల

మీద పట్టు ఉండాలి. లేకపోతే మిమ్ములను చేర్చుకొన్న రాష్ట్రానికి, శిక్షణా సమయంలో మీరు భారమవ్వచ్చు.

**మిషనరీ విద్యార్థిగా ఎదుర్కొనే సమస్యలు ఏమిటి?**

1. ఒక విద్యార్థిగా మీ ఇ.యు లో పొందిన సహవాసాన్ని మిషనరీ విద్యార్థిగా ఉన్నప్పుడు పొందలేకపోవచ్చు.
2. పయనీరింగ్ స్థలాలలో ఉన్న చాలా మంది మిషనరీ విద్యార్థులకు గ్రాడ్యుయేట్ల సహాయం, మద్దతు లేకపోవడంతో ఒంటరిగా మరియు ఇతరులకు దూరంగా ఉన్నట్టు భావిస్తారు. మిషనరీ విద్యార్థులు భాషను అర్థం చేసుకోలేకపోవడం, కొత్త సంస్కృతికి అలవాటు పడడం కష్టమైతే నిరాశను ఎదుర్కొంటారు.
3. మిషనరీ విద్యార్థులు ఒకేసారి చదువుతో పాటు, పరిచర్య చేయడం, భాష నేర్చుకోవడం, సంస్కృతిని అర్థంచేసుకోవాల్సి రావడంతో మెరుగైన విద్యార్థిగా రాణించలేకపోవచ్చు.
4. మీరు ఉండే ప్రాంతంలో పోటీతత్వాన్ని కోల్పోవచ్చు. క్రొత్త స్థలంలో ఫీజులు, వసతి ఖర్చులు అధికమవ్వచ్చు.
5. మీ స్వంత ఊరికి ఈ ప్రదేశం చాలా దూరంగా ఉండడంతో ప్రయాణానికి రెండు మూడు రోజులు పట్టవచ్చు. సంవత్సరానికి ఒకటి కంటే ఎక్కువసార్లు మీ స్వంత ఊరును సందర్శించలేకపోవచ్చు.

గణాంకాల ప్రకారం, 50% మాత్రమే కృతార్థులయ్యారు. కొందరు వెంటనే వెనుతిరిగారు., కొందరు పాక్షికంగా తిరిగి వచ్చారు, సబ్జెక్ట్స్ మిగిలాయి. ఎవరైతే పరిస్థితులను తట్టుకొని నిలబడ్డారో, వారు చదువు పూర్తి చేసుకొని స్టాఫ్ వర్కర్స్, టెంట్ మేకర్స్‌గా పనిచేస్తున్నారు.

**మిషనరీ విద్యార్థి కావాలని దేవుడు కోరుకుంటే ఇప్పుడు మీరు ఏమి చేయవచ్చు?**

**ఎ) ప్రణాళిక**

మొదట మీరు ఏ కళాశలలో చదవవాలనుకుంటున్నారో తెలుసుకోవడానికి దేవుని చిత్తాన్ని వెతకండి. ఏ యూనివర్శిటీ/కళాశాలలో అవసరత మెండుగా ఉందో తెలుసుకోవడానికి, టియంఐ (బ్రదర్ తిరుపతయ్య - 7600255699) నుండి ఆయా విశ్వవిద్యాలయాలు/ కళాశాలల జాబితాను పొందవచ్చు.

**బి) వెళ్ళే ముందు**

1. ఈ స్థలాల గురించి ప్రార్థించడం ప్రారంభించండి మరియు మీరు ధరఖాస్తు చేసుకొనే కళాశాలల జాబితాను తగ్గించమని దేవుని సహాయం అడగండి. ఒక నిర్దిష్ట స్థలం గురించి దేవుడు మీ హృదయంలో భారం కలుగజేసినప్పుడు ఆ స్థలం గురించి మరింత సమాచారం సేకరించండి.
2. ఆ ప్రదేశాల్లోని పరిచయాల కోసం టి.యం.ఐ (TMI)/ యు.ఇ.యస్.ఐ స్టాఫ్‌ను అడగండి. సూడెంట్ వాలంటరీ ప్రోగ్రామ్ (SVP) లో భాగంగా ఆ ప్రదేశాలను సందర్శించినప్పుడు లేక ఒకటి లేదా రెండు రోజులు అక్కడ గడపటానికి ప్రణాళిక చేసుకొంటే అక్కడి కళాశాలలోని కోర్సులు, ఎంపిక విధానం, ఫీజు వివరాలు, హాస్టల్ సౌకర్యాలు మొదలైన వాటి గురించి నేరుగా తెలుసుకోవచ్చు.
3. ప్రవేశ పరీక్షలకు సిద్ధంకండి. సంబంధిత పత్రాలు సిద్ధపరచుకోవడం కాని, ఇంకా ఏమైనా అవసరమైనవి ఉంటే వాటిని పూర్తి చేయండి. ప్రవేశ ప్రకటనల కోసం జాతీయ వార్తాపత్రికలు, యూనివర్శిటీ/కళాశాల వెబ్‌సైట్లను చూడండి.
4. భాష నేర్చుకోవడం ప్రారంభించండి. దేవునితో శ్రేష్టమైన సమయాన్ని గడపండి. ప్రాథమిక బైబిల్ జ్ఞానాన్ని సంపాదించుకోండి.
5. ఆహారంగా పెట్టిన ప్రతిదానిని తినడం నేర్చుకోండి. మీకు నచ్చనివి కూడా తినడానికి సిద్ధంకండి. మీ గురించి పట్టింపు కలిగిన వ్యక్తులతో మీ విషయాలను పంచుకోండి, తద్వారా వారు మీ కొరకు ప్రార్థన చేస్తారు.
6. సారథ్యం వహించడానికి కాక సేవ చేయడానికి సిద్ధంగా ఉండండి. పరిస్థితులకు, ఆ రాష్ట్రం / ప్రదేశం యొక్క పరిచర్య విధానాలకు అనుగుణంగా పనిచేయడానికి సిద్ధంగా ఉండండి.

**సి) వెళ్ళిన తరువాత**

1. గొప్ప ఆహ్వానాన్ని ఆశించవద్దు, అలాగే గొప్ప త్యాగం చేశానని భావించవద్దు.
2. స్థానిక పరిచర్యలోని ప్రణాళికలు, చేయవలసిన పనులను అడిగి అర్థం చేసుకొండి (మీ సొంత పద్ధతిలో చేయడానికి ప్రయత్నించవద్దు).
3. వివిధ కళాశాలలో చదివే స్థానిక విద్యార్థుల పరిచయాలు పొందడానికి మెయిన్‌లైన్ చర్చిని ఎంచుకోండి.
4. చదువుకు మొదటి ప్రాధాన్యతనిస్తూ, క్వయిట్ టైం, ప్రార్థన, పిబిఎస్, ఔట్‌రీచ్, సంఘాలలో బైబిలు స్టడీస్‌ను ప్రారంభించడం లాంటి వాటి మీద దృష్టిపెట్టండి.
5. విద్యార్థులను, సంఘ సభ్యులను వ్యక్తిగతంగా వెళ్ళి కలుసుకోవడానికి చొరవ తీసుకొండి.
6. తోటి విద్యార్థులతో, పొరుగువారితో మంచి సంబంధాలు పెంచుకోండి. వారితో విలువైన సమయాన్ని గడపండి.
7. సువార్తను అర్థవంతంగా పంచుకోవడానికి ప్రతి అవకాశాన్ని ఉపయోగించుకోండి. సువార్తకు సుముఖత చూపిన వ్యక్తులకు బైబిలు స్టడీస్‌ను ప్రారంభించండి. వారిలో కొందరినైన యేసుక్రీస్తుతో వ్యక్తిగత అనుభవంలోకి నడిపించి శిష్యులనుగా చేయండి ●

**కార్తీక్,** యం.టెక్ (ఐఐటి రూర్కీ), ఐఈయస్-2013, ముంబైలోని సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీలో పనిచేస్తున్నారు



Missions Special

# OPPORTUNITIES in MISSIONS

- Dr. Thirupathaiah Pothuraju

Finding a job in North India is not difficult, but willingness to leave our comfort zone for the sake of the gospel is the greatest challenge. If you are willing, it would be our pleasure to help you in every possible way till you reach God's destination and after that too. With the emerging political situation in our country, witnessing in many places (people groups, colleges etc.) is practically impossible for Christian missionaries but opportunities remain open to Christian professionals (tentmakers). Multiple opportunities are awaiting for God's children to involve in His missions as tentmakers and missionary students.

Ruth Siemens in her article titled 'Why Did Paul Make Tents?' said that "the church needs thousands of Christian professional people (tentmakers) to finish evangelizing the world, like engineers, scientists, business people, health care workers, athletes, agriculturists, computer technicians, media specialists and educators of all kinds-tentmakers who can integrate work and witness in the 21st century as the Apostle Paul did in the 1st century."

When we think about oppor-tunities in education sector, there are plenty of opportunities available for both tentmakers and missionary students to work and to study, respectively. Let me put before you some statistics of education sector in North Indian States where tentmakers and missionary students are needed. About 525 Universities, 18921 Colleges, 3481 Stand-alone institutes and 913469 schools are there in 14 UESI TM Cell focused states (see Table for more details). Altogether 936396 options are available for a tentmaker to get a job and 22927 options are available for a missionary student to get admission into a course. But you need only one option. If God calls you for missions, will He not open one door for you? Surely He will open a door for you. Those who want to do PhD, you may prefer Universities/Institutes in North India because you will get 4-5 years of time to involve in missions. There is a demand for South Indian School teachers in North India with good amount of salary, and almost all schools run only half day till 2pm, so school teachers also get sufficient time to involve in missions. Apart from education sector, there are many top companies, industries, hospitals, pharmaceutical companies, etc. in North Indian States, if you have expertise. The following are expected timelines for openings and notifications:

**September-October**:

Commencement of online registration for national entrance exams like IIT JAM, GATE, CAT, UGC NET, CSIR JRF etc.

**January-March:**

Commencement of online registration for national entrance exams like GPAT, IIT JEE, NEET, CUCET, UGC NET and CSIR JRF as well as entrance exams of local colleges/universities/institutes.

**April-May**:

Admission process to all colleges/ universities/institutes into various courses.

**February-March**:


Openings for school teacher jobs because new academic year starts here from April onwards for schools.

**May-June**:

Openings for college teaching/ non-teaching faculty because new academic year starts here from July onwards for colleges/universities/ institutes.

**Throughout the year**:

Openings in industries/companies/ hospitals/pharmaceutical and others.




*If you want to receive a softcopy of this booklet, write to uesitmi@gmail.com*

# PRAYER CARD: FOCUSED CITIES OF NORTH INDIAN STATES

(Focused cities are the cities where tentmakers and missionary students are needed to initiate/sustain the ministry)

**"Therefore pray the Lord of the harvest to send out laborers into His harvest." Matthew 9:38 (NKJV)**

**NORTH WEST ZONE**

| State | Focused Cities | State | Focused Cities | State | Focused Cities | State | Focused Cities |
|---|---|---|---|---|---|---|---|
| 1. Jammu & Kashmir | Udhampur | 2. Himachal Pradesh | Solan | 3. Punjab | Amritsar | 4. Haryana | Hisar |
| | Samba | | Chamba | | Rup Nagar | | Kurukshetra |
| | Kathua | | Mandi | | Patiala | | Sirsa |
| | Rajouri | | Bilaspur | | Sangrur | | Karnal |
| | Awantipura | | Una | | Bathinda | | Bhiwani |
| | | | | | Ferozpur | | Rohtak |

**NORTH ZONE**

| State | Focused Cities | State | Focused Cities | State | Focused Cities |
|---|---|---|---|---|---|
| 1. Uttarakhand | Haridwar | 2. Rajasthan | Bharatpur | 3. Uttar Pradesh | Moradabad |
| | Srinagar | | Bikaner | | Aligarh |
| | Kotdwar | | Ajmer | | Azamgarh |
| | Pantnagar | | Jodhpur | | Jhansi |
| | Kashipur | | Udaipur | | Fatehpur |

*"The Lord is far from the wicked, but he hears the prayer of the righteous."* ***Proverbs 15:29***

**NORTH CENTRAL ZONE**

| State | Focused Cities | State | Focused Cities |
|---|---|---|---|
| 1. Chhattisgarh | Raigarh | 2. Madhya Pradesh | Sagar |
| | Korba | | Rewa |
| | Dhamtari | | Ujjain |
| | Bhatapara | | Vidisha |
| | Jagdalpur | | Shivpuri |

*"This is the confidence we have in approaching God: that if we ask anything according to his will, he hears us."* ***1 John 5:14***

**EAST ZONE**

| State | Focused Cities | State | Focused Cities | State | Focused Cities | State | Focused Cities |
|---|---|---|---|---|---|---|---|
| 1. Bihar | Gaya | 2. Jharkhand | Palamu | 3. West Bengal | Durgapur | 4. Sikkim | Gangtok |
| | Motihari | | Chailbassa | | Murshidabad | | Majitar |
| | Muzaffarpur | | Gumla | | Kalyani | | Ravangla |
| | Darbhanga | | Hazaribhag | | Jalpaiguri | | |
| | Bhagalpur | | | | Kharagpur | | |
| | Begusarai | | | | | | |

**UESI NEGF Tentmakers Cell**



| List of Universities, Colleges, Stand-alone institutes and Schools in TM Cell Focused States | | | | | |
|---|---|---|---|---|---|
| S. No | State | No. of Universities | No. of Colleges | No. of Stand-alone institutes | No. of Schools |
| | | source: http://aishe.nic.in | | | http://schoolgis.nic.in |
| North West Zone | | | | | |
| 1 | Himachal Pradesh | 26 | 336 | 81 | 18187 |
| 2 | Jammu and Kashmir | 15 | 293 | 105 | 29961 |
| 3 | Punjab | 32 | 1063 | 398 | 28875 |
| 4 | Haryana | 48 | 1038 | 225 | 23743 |
| 5 | Chandigarh | 3 | 25 | 7 | 229 |
| North Zone | | | | | |
| 6 | Rajasthan | 83 | 3156 | 484 | 106283 |
| 7 | Uttarakhand | 36 | 438 | 161 | 23331 |
| 8 | Uttar Pradesh | 79 | 7078 | 920 | 256834 |
| North Central Zone | | | | | |
| 9 | Madhya Pradesh | 65 | 2191 | 339 | 134103 |
| 10 | Chhattisgarh | 28 | 760 | 71 | 56511 |
| East Zone | | | | | |
| 11 | Bihar | 33 | 840 | 150 | 90354 |
| 12 | Jharkhand | 25 | 313 | 77 | 45598 |
| 13 | West Bengal | 45 | 1371 | 456 | 98182 |
| 14 | Sikkim | 7 | 19 | 7 | 1278 |
| **Total (in TM Cell States) (A)** | | **525** | **18921** | **3481** | **913469** |
| Total (in India) (B) | | 993 | 39931 | 10725 | 1516012 |
| **Percentage of (A) in (B)** | | **53%** | **47%** | **32%** | **60%** |

If you want to know detailed information about colleges, universities, schools and industries in a focused city of UESI TM Cell focused states, please refer 'UESI Tentmakers Cell-Prayer cum Information Booklet'. If you want to receive a softcopy of this booklet, please send an email to uesitmi@gmail.com or call 9756048885.

# Student Volunteer Program (SVP)



**- Yella Swamy Kathy**

Whenever I remember SVP, I remember the RTC slogan i.e., “You see more, you Love more”. SVP is a program for Student/ Graduate volunteers who are interested and willing to spend a short period of their life with another people group and culture, under the guidance of an experienced missionary.

## Participants

Student and young graduates who are born again Christians from EU & EGF background as well as from various church backgrounds can apply. Generally, we take two months to process the applications but because of COVID, academic schedules and holidays have been typically changed. So, we are attaching the various time slots on the registration page, opt for one at your ease. After the program is finished, kindly send back the feedback or report along with a research paper based on the questionnaire sent to you.

## Purpose

**1.** To become a volunteer in God’s Mission.

2. To have first-hand exposure in the Mission field
3. To know the exciting things happening in the Mission Field
4. To know the needs of the various people groups
5. To have a tough and adventurous experience in life with God
6. To observe and learn from the life and experience of Missionaries

7. To confirm God's specific call for God's Mission.

## Period

There are no specific and fixed dates. The program can be arranged at any time according to the convenience of the participants. The duration must be 10-15 days.

## Place

It is arranged anywhere in India provided the participants raise a part of the travel expenses. We as USEI-Telangana have partnership states as Bihar and Jharkhand. Most of our prayer and support is sent to these states. So, we are sending the SVP delegates to these focused states.

Girls will be sent to places where missionary families are stationed as per the availability and with the permission of the State Secretary. We will send a staff family along with these delegates.

## Preparation (Training)

The participants stay and work with a Missionary/ Staff Worker in the field. The learning is through observation, discussion, questionnaire, and actual work along with the Missionary/ Staff Worker.

The field will contribute tremendously to the life of the participants more than their contribution to the field. A person can learn what can never be learnt from books or classrooms.

## Hosts

This program is arranged in partnership with all the Indian Missions in more than 1300 Mission Stations under India Missions Association (IMA), IEM, FMPB, EFI, Interserve, EFICOR and UESI will be the hosts and guide.

## Financial Support

Available for all needy students and unemployed Graduates. UESI-TS is very generous towards the SVP programs. We bear one-side fare and boarding, lodging expenses will be worked out with the host states.

## Impact

All the previous participants had testified that their eyes were opened towards God's Mission through SVP. Their perspective about missions was changed and they became well aware of the socio-economic, linguistic, and spiritual needs of the various people groups. Their hearts were filled with compassion leading them to serve humanity according to God's direction. One of our SVP team became missionary students and another SVP team is praying regularly for a particular state. The saga of stories will continue... •

---

## For more information

If you are excited to be a volunteer in Missions and can spare 10-15 days, then contact us:

**Yella Swamy Kathy,** Secretary, Missions Department, UESI – TS,
Cell: 9440446234/ 7989872909, Email: yskathynano@gmail.com,

**Sandeep,** Staff in charges for Mission Dept., UESI – TS,
Cell: 9052050030, Email: doulossundeep@gmail.com,

# MISSIONS SPECIAL

# FAQ

## MISCONCEPTIONS ON MISSIONS

- Sibhu K Matthew



**1. What is the difference between Mission and Missions?**

"Mission is the dynamic process by which God will transform the earth He himself created, now spoiled by human sin and the powers of evil into the new heavens and new earth of God's redeemed creation" defines Christopher Wright. Mission is what God does.

Missions is the co-labouring of God's people with God to fulfil His mission. His mission is to redeem and reconcile the lost people back to himself and 'to unite all things in him, things in heaven and things on earth." Eph. 1:10 Missions is what we do to fulfil God's mission.'

**2. What is the task of the mission?**

The primary task of God's mission is making "disciples of all nations" which Jesus commissioned his disciples to do and which the early apostles did. The mission will be fulfilled when people from every nation, tribe, and tongue will worship God and enjoy his presence eternally.

**3. Who should engage in God's mission?**

The call to engage in God's mission is for all God's people irrespective of age and gender. Nobody is exempted from it. God's mission which was Jesus' priority becomes your priority, if you are a disciple of Jesus. "And if you love the glory of God and if you love people you have three possibilities: Go. Send. Or Disobey," says John Piper

**4. When can somebody start getting involved in God's mission?**

The primary task of God's mission is "making disciples of all nations" so the disciple-maker should be a disciple of Christ who is spiritually mature. Yes. We need to prepare ourselves for the task that God calls to do. Then, God will continue to equip you on the job.

**5. Where should I engage in God's mission?**

We need to engage in God's mission wherever God asks us to do. Often, we have misunderstood the verse in Acts 1:8 that we should first start in Jerusalem (our home town) and then go to other places. But from the context, we understand that the disciples were not from

Jerusalem but Galilee. Of course, we need to be witnesses in our places. But the preference should be wherever God wants us to be than where we think it needs to be done. How will we know it? Seek God and he will guide you step by step.

### 6. What should be our priority in God's mission?

Will we feed the hungry first or feed those who are already fed enough? We feed those who are hungry. In God's mission, we give priority to those people/places where there is no access to the Gospel. (Rom. 15:20) And most of the time the people/places without access to the Gospel will be in remote areas or socially or culturally difficult to reach. That's why traditionally missions focused more on tribal areas, that doesn't mean that tribal ministry alone is the mission concern. God wants people everywhere (Rural or Urban) to know him and be reconciled with him.

### 7. What about social issues?

Should we first share the Gospel or give food? Which is the most important? The better response would be to see how Jesus responded to individuals in the gospels. Jesus responded to the needs and context of the person he was ministering to. For example, Jesus first broke the social barriers in the case of both Zacchaeus and the Samaritan woman, and then he shared the Gospel. In the case of Nicodemus, he directly shared the Gospel. So how we should respond depends on the context and need.


### 8. What would happen, if I don't obey God's Call?

God's call to us to be his co-workers in His mission is a privilege and an honour. If we don't utilize the opportunity now, we will not get another chance; we will be the losers. Remember this is God's mission and he will accomplish His mission through anyone willing to obey him●

---

**Sibhu K Matthew,** Former UESI Kerala staff now engaged in missions mobilisation based in Bangalore

♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦



# యోనా

- యన్.సి.హెచ్.వి.కృష్ణమాచార్యులు







### భయభక్తులు కలిగిన వాడే కాని...

యోనా భూమ్యాకాశములను సృష్టించిన యెహోవా దేవుని ప్రవక్తనని, హెబ్రీయుడనని, దేవుని యందు భయభక్తులు కలిగి యున్నవాడనని తనను తాను పరిచయం చేసుకుంటాడు (యోనా 1:9). కానీ దేవుడు నీనెవె పట్టణస్తులకు దుర్గతి కలుగుతుందని ప్రకటించమన్నప్పుడు తాను చూపిన అవిధేయత, ఆ ప్రజలను దేవుడు శిక్షించడం మానినప్పుడు యోనా వ్యక్తపరిచిన కోపం, దేవుడు ఆశించిన పరిపక్వతలోకి ప్రవక్త ఎదగలేదని అర్థమవుతుంది.

### యోనా నేపథ్యం

యోనా గత్హేపరు పట్టణానికి చెందిన అమిత్తయి కుమారుడు. సుమారు క్రీ.పూ.800 సం॥ ఇశ్రాయేలు ఉత్తర రాజ్యాన్ని రెండవ యరొబాము పరిపాలిస్తున్న కాలంలో ఉన్న ప్రవక్త (2 రాజులు 14:25).

### దేవుడు యోనాకు నేర్పించిన పాఠాలు

నీనెవె ప్రజలు క్రూరమైనవారని చరిత్ర చెబుతుంది. బైబిల్‌లోని నహూము ప్రవచనాల ద్వారా కూడా ఈ విషయాన్ని గ్రహించవచ్చు. దేవుడు వారిని నాశనం చేయబోతున్నట్టు ప్రకటించమని యోనాను పంపుతాడు. అయితే పాపులు పశ్చాత్తాపపడితే దేవుడు క్షమించేవాడని యోనాకు తెలుసు. నీనెవె వారి విషయంలో ఆవిధంగా జరగకూడదని ఆశించి, దేవుని ఆజ్ఞకు వ్యతిరేకంగా యోనా తర్షీషుకు పారిపోతాడు. నీనెవెకు దూరంగా పారిపోతే, దేవుడు ఆ పని గురించి మాట్లాడడం ఆపేస్తాడని భావించాడు. కానీ దేవుడు తన సార్వభౌమాధికారంలో యోనా ప్రయాణించే ఓడను ప్రమాదానికి గురిచేసినప్పుడు, ఓడలోని ప్రయాణికులు యోనా సలహా చొప్పున తనను సముద్రంలో వదిలేసేటట్టు చేస్తాడు. అద్భుతంగా ఒక చేప ఆయనను మింగి మూడు దినాలు తర్వాత ఒడ్డున కక్కివేయునట్లు చేస్తాడు. ఆ సమయంలో

చేప కడుపులో నుండి యోనా దేవునికి ప్రార్థిస్తాడు. ఈ అనుభవం ద్వారా దేవుని సన్నిధి నుండి ఎవరూ తప్పించు కోలేరని, దేవుడు ప్రార్థనలు ఆలకించేవాడని, రక్షణకు కర్తయని అనుభవ పూర్వకంగా నేర్చుకుంటాడు.

ఇది జరిగిన తర్వాత, దేవుడు మరలా మాట్లాడి యోనాను నీనెవెకు పంపుతాడు. ఇక నలువది దినములకు నీనెవె పట్టణము నాశనమగునని ప్రకటించినప్పుడు నీనెవె ప్రజలు, రాజు పశ్చాత్తాపపడ్డారు. కాబట్టి దేవుడు వారిని నాశనం చేయకుండ మానుకోగా, యోనాకు బహుగా కోపం వస్తుంది.

అప్పుడు దేవుడు చొరవ తీసుకొని ఒక మొక్క ద్వారా తన కనికరం గురించి తెలియజేస్తాడు. అలసిపోయిన యోనాకు నీడనిచ్చిన ఒక మొక్క, సూర్యుని వేడికి, పురుగు బట్టి చనిపోతే యోనా బాధపడుతాడు. యోనా తాను నాటని, పెంచని, ఒక్క రోజు వయసున్న ఒకే ఒక మొక్క నాశనం గురించి చింతిస్తే "1,20,000 కంటే ఎక్కువయిన మనుష్యులు, ఇతర జీవరాశులు కలిగిన నీనెవె పట్టణం" గురించి దేవుడు ఎలా కనికరం లేకుండా ఉండగలడు?

### యోనా జీవితం ద్వారా మనం నేర్చుకోవాల్సిన పాఠాలు

1) పక్షపాతం, స్వచిత్తంతో దేవుని చిత్తానికి దూరంగా పారిపోవడమంటే దేవుడు మాట్లాడే ప్రార్థన, సహవాసం, వాక్యం నుంచి దూరంగా పారిపోవడమే. ఇది అవివేకం, హానికరం!
2) మనం దేవుని మనస్సును అర్థం చేసుకోకుండా, కొన్ని సార్లు యాంత్రికంగా, అయిష్టంగా వేరు దృక్పథాలతో దేవుని పనిలో ఉంటాము. ఆ స్థితి నుంచి ఎదిగి దేవుని మనసు, ప్రేమ కలిగి ఆయన గుణలక్షణాల్లో ఆనందిస్తూ ఆయన ఆజ్ఞలకు విధేయులమవ్వాలి. దేవుని ప్రేమ, స్వభావం మనలో వుండి మనలను బలవంతం చేయాలి, నడిపించాలి.
3) మనం దేవుని బిడ్డలం కనుక, మనలను హింసించే వారిపట్ల, క్రూరులైన వారిపట్ల సయితం ప్రేమ, కనికరం చూపాలి. వారు కూడా సువార్త విని రక్షించబడలానే కోరిక కలిగియుండాలి. భారత దేశంలో క్రీస్తు సువార్తకు వ్యతిరేకంగా ఉన్న వారిపట్ల మన స్పందన, ప్రార్థన ఏంటి? ●

**యన్.సిహెచ్.వి.కృష్ణమాచార్యులు,** బిఎస్ఎన్ఎల్‌లో జూనియర్ టెలికాం ఆఫీసర్‌గా పనిచేస్తున్నారు మరియు మల్కాజిగిరి జోన్ గ్రాడ్యుయేట్‌గా ఉంటున్నారు

✦ ✦ ✦ ✦ ✦ ✦ ✦ ✦



### ప్రియమైన విద్యార్థి వెలుగు పాఠకులకు విజ్ఞప్తి

**ప్రతి నెల 15వ తారీఖు లోపల ఇ.యు, ఇ.జి.యఫ్‌కు చెందిన ప్రాముఖ్యమైన రెండు స్తుతి మరియు రెండు ప్రార్థనాంశాలను మాత్రమే వివి ప్రేయర్ పాయింట్స్ లింక్ ద్వారా పంపించగలరు. రచనపై ఆసక్తి కలిగిన వారు తమ వ్యాసములు, కథలు, కవితలు editorvv2018@gmail.com కు పంపించగలరు.**

మార్చి నెలలో వివిధ 'మిషన్స్' ఆర్టికల్స్ ప్రచురించడానికి సహాయపడిన మిషన్స్ డిపార్ట్‌మెంట్ సెక్రటరీ బ్రదర్ ఎల్లా స్వామి మరియు డిపార్ట్‌మెంట్ సభ్యులకు వివి ఎడిటోరియల్ బోర్డ్ కృతజ్ఞతలు తెలుపుచున్నది.

## వార్తలు

- ✦ భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) తెలంగాణ నూతన ఛైర్మన్‌గా సమీర్ గోయల్ ఎన్నికయ్యారు. 2021-22 సంవత్సరానికి ఆయన ఈ హోదాలో పనిచేస్తారు. సమీర్ గోయల్ ప్రస్తుతం కోరమాండల్ ఇంటర్నేషనల్ ఎండీగా వ్యవహరిస్తున్నారు.
- ✦ భారత స్టార్ రెజ్లర్ బజ్‌రంగ్ పునియా ప్రపంచ రెజ్లింగ్ 65 కిలోల విభాగంలో తిరిగి నంబర్‌వన్ ర్యాంకును సొంతం చేసుకున్నాడు.
- ✦ భారత తీర్మానం మేరకు 2023ను 'అంతర్జాతీయ చిరుధాన్యాల (మిల్లెట్లు) సంవత్సరం'గా పాటించేందుకు 193 సభ్య దేశాలతో కూడిన ఐక్యరాజ్యసమితి (ఐరాస) సర్వప్రతినిధి సభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది.



When man listens, God speaks; when man obeys, God acts; when man prays, God empowers
- E. Stanley Jones

# మార్చి 2021 ప్రార్థనాంశాలు

**ఉత్తర తెలంగాణ**

**రీజినల్ కో-ఆర్డినేటర్: సహో. ఆర్. వినయ్ కుమార్**
**డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్: నిజామాబాద్ - సహో. జి. మహారాజ్**
**మెదక్ - సహో. పి. నరేందర్**
**స్టాఫ్:**
**ఆర్మూర్-సహో.కె.రవికుమార్ & సహోదరి అరుణ కుమారి**
**సంగారెడ్డి - సహో.సి.హెచ్.ప్రభాకర్ & సహోదరి సుష్మ**
**స్టాఫ్ ఆన్ ప్రొబేషన్: సిద్దిపేట-సహో.సి.సి హెచ్.నాగరాజ్**

**పటాన్‌చెరు:** క్రమంగా జరుగుచున్న ఇ.యు, ఇ.జి.యఫ్ బైబిల్ స్టడీస్, పఠాన్‌చెరు, బీరంగూడ, బండ్లగూడ, ఇస్నాపూర్‌లలో బాలికల భౌతిక బైబిల్ స్టడీస్ సమావేశాలను ప్రణాళిక చేయుటను బట్టి స్తుతించండి.

ఇ.జి.యఫ్, ఇ.యు బైబిల్ స్టడీస్, విద్యార్థులు చదువులకు మరియు గ్రాడ్యుయేట్లు ఉద్యోగంతో పాటు పరిచర్యకు తగిన సమయం కేటాయించునట్లు, బ్రదర్ సామ్యూల్ జేఇఇ పరీక్ష నిమిత్తం ప్రార్థించండి

**కామారెడ్డి:** బ్రదర్ లక్ష్మణ్ అంకుల్ గారికి, సిస్టర్ చిట్టికి అనుగ్రహించిన స్వస్థత, జరిగిన జిల్లా ఉపవాస ప్రార్థనను బట్టి స్తుతించండి.

క్రమమైన ఇజియఫ్, బైబిల్ స్టడీస్, యంపిసి, మౌనధ్యాన సమయం, క్రొత్త నాయకత్వం నిమిత్తం ప్రార్థించండి.

**నిజామాబాద్:** బ్రదర్ పోసెట్టి, సిస్టర్ జ్యోతిల వివాహం, కళాశాలలు తిరిగి ప్రారంభించుటను బట్టి స్తుతించండి.

వార్షిక ప్రణాళిక, ఎక్కువ మందికి సువార్తను ప్రకటించి శిష్యులనుగా, నాయకులనుగా తర్ఫీదు చేయునట్లు, యస్‌యస్‌సి, ఇంటర్ పరీక్షలు రాస్తున్న గ్రాడ్యుయేట్స్ పిల్లల కొరకు, యంగ్ గ్రాడ్యుయేట్స్ భవిష్యత్తు, స్టాఫ్ బ్రదర్ రవి మరియు అరుణల నిమిత్తం ప్రార్థించండి.

**సంగారెడ్డి:** బ్రదర్ సునీల్ నూతన గృహ ప్రవేశం, బ్రదర్ వీరేశం ఎంగేజ్‌మెంట్, ఓడియఫ్‌లో ప్రారంభమైన బైబిల్ స్టడీస్, సిస్టర్ ఎస్తేర్ రాజకుమార్‌కు వచ్చిన ఉద్యోగమును బట్టి స్తుతించండి. స్టాఫ్ బ్రదర్ ప్రభాకర్ కుటుంబం కొరకు, బ్రదర్ ప్రవీణ్ కుటుంబ ఆదరణ, సిస్టర్ హేమ రవి కిరణ్ ఆరోగ్యం నిమిత్తం పార్థించండి.

**సిద్దిపేట:** నూతన విద్యార్థులను దేవుడు పరిచయం చేస్తున్న విధానం బట్టి, నూతన స్టాఫ్ పరిచర్య కొరకు, ప్రారంభించబడిన బాలుర బిబియస్, క్రమంగా జరుగుచున్న ప్రభుత్వ వైద్య కళశాల బాలికల ఇబియస్, రక్షింపబడిన ముగ్గురు బాలికలను బట్టి స్తుతించండి.

ఫిబ్రవరి 24 నుండి 26 వరకు జరుగు ప్రభుత్వ వైద్య కళశాల బాలికల డిటి క్యాంపు, క్రమంగా ఇజియఫ్ జరుగునట్లు, సీనియర్ విద్యార్థులు స్థిర హృదయంతో, దర్శనంతో పరిచర్యలో పాల్గొనునట్లు, నూతన విద్యార్థులు దేవుని తెలుసుకొనునట్లు ప్రార్థించండి.

**జహీరాబాద్:** క్రమంగా జరుగుతున్న బిబియస్, ఇజియఫ్, గ్రాడ్యుయేట్లు పరిచర్యలో పాల్గొనుటను బట్టి స్తుతించండి.

అందరి ఆత్మీయ ఎదుగుదల, విద్యార్థుల పరీక్షలు, యంపిసిలు క్రమంగా జరుగునట్లు, బ్రదర్ వినయ్ ఆరోగ్యం, సిస్టర్ లేపాక్షి కిడ్నీ సమస్య నుండి స్వస్థత, బ్రదర్ ప్రభు కుమార్ కోడలి చిన్న కుమార్తె ఇంక్యుబేటర్‌లో ఉంటుండగా తర్వగా స్వస్థపడునట్లు, సిస్టర్ సునంద వివాహం, బ్రదర్ దిలీప్ పాల్గొను కాంపిటీషన్, వారి సోదరి రక్షణ, బావ నూతన ఉద్యోగం కొరకు ప్రార్థించండి.

**దక్షిణ తెలంగాణ**

**రీజినల్ కో-ఆర్డినేటర్: సహో. వెంకన్న**
**డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్: నల్గొండ - సహో. సి.హెచ్. రాబర్ట్**
**మహబూబ్‌నగర్ - సహో. వెంకటస్వామి**
**స్టాఫ్:**
**నల్గొండ - సహో.యన్.శ్రీనివాస్ & సహోదరి ఉష**
**స్టాఫ్ కో-ఆర్డినేటర్: సూర్యపేట - సహో.సుధాకర్**
**గ్రాడ్యుయేట్ హెల్పర్: సహో. జి. దేవేందర్, గద్వాల్**

**సూర్యపేట:** జనవరి 26న జరిగిన ఇవాంజలిస్టిక్ క్యాంపును బట్టి స్తుతించండి.

స్టూడెంట్స్ ఫాలోఅప్, బాలికల ఇబియస్ క్రమంగా జరుగునట్లు, విద్యార్థుల ఆత్మీయ ఎదుగుదల, చదువుల కొరకు, సిస్టర్ మహిమ ఆరోగ్యం, సింగిల్ గ్రాడ్యుయేట్స్ పూజ, నందిని, శైలజ భవిషత్తు, ఉద్యోగం, స్టాఫ్ బ్రదర్ సుధాకర్‌కు పరిచర్యలో దేవుని నడిపింపు, బ్రదర్ ప్రశాంత్ వివాహం, ఉద్యోగం నిమిత్తం ప్రార్థించండి.

**నార్త్ తెలంగాణ**

**రీజినల్ కో-ఆర్డినేటర్: సహో. కె. శ్రీనివాస్**
**డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్:**
**ఆదిలాబాద్ - సహో.లూథర్ కింగ్**
**కరీంనగర్ - సహో.డి.రాము**
**స్టాఫ్:**
**కరీంనగర్ - సహో.ఎన్.మోహన్ & సహోదరి స్నేహ లత**
**స్టాఫ్ కో-ఆర్డినేటర్ : ఆదిలాబాద్ - సహో. సి.రఘుపతి**

**కరీంనగర్:** సంఘాలతో నూతన పరిచయాలు, క్రమంగా జరుగుచున్న బిబియస్, ఇజియఫ్, డిటి క్యాంపుకు హాజరైన విద్యార్థులను బట్టి స్తుతించండి.

సంఘం ద్వారా లభించిన నూతన విద్యార్థులకు ఇబియస్, బాలికల ఇబియస్ ప్రారంభించునట్లు, ఇ.యు, ఇజియఫ్‌లలో నాయకత్వం కొరకు, విద్యార్థులు, గ్రాడ్యుయేట్ల మధ్య సాన్నిహిత్యం పెరుగునట్లు ప్రార్థించండి.

**వేములవాడ:** ప్రారంభించబడిన ప్రేయర్ సెల్, నూతనంగా వచ్చిన గ్రాడ్యుయేట్ కుటుంబమును బట్టి స్తుతించండి.

బ్రదర్ వినోద్ కుమార్, సిస్టర్ లలితల ఆరోగ్యం, గర్భఫలం కొరకు ప్రార్థించండి

**కాటారం:** జరుగుతున్న ప్రాత:కాల ప్రార్థనలు, బిబియస్, ఇజియఫ్, మైక్రో ప్రేయర్ సెల్స్‌ను బట్టి స్తుతించండి.

విద్యార్థుల పరీక్షలు, ఆరోగ్యం, గ్రాడ్యుయేట్లు కుటుంబం, ఉద్యోగం, పరిచర్యకు తగిన సమయం కేటాయించుటకు, వారి పిల్లల రక్షణ, చదువుల నిమిత్తం ప్రార్థించండి.

**జెయన్‌టీయూ, కొండగట్టు:** ఇవాంజలిస్టిక్ క్యాంపును ప్రణాళిక చేయుటను బట్టి స్తుతించండి.

క్యాంపుకు విద్యార్థులు హాజరగునట్లు, వారి పరీక్షలు, ఇ-క్యాంపు అర్థవంతంగా జరుగునట్లు ప్రార్థించండి.

**సెంట్రల్ తెలంగాణ**

**రీజినల్ కో-ఆర్డినేటర్: సహో. బి. దేవరాజ్**
**డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్: హైదరాబాద్ - సహో. వై సత్యవేలు**
**రంగారెడ్డి - సహో. సి. శ్రీకాంత్**
**స్టాఫ్:**
**హైదరాబాద్- సహో.కె.గాబ్రియేల్ & సహోదరి నీతూ మస్సీ**
**రంగారెడ్డి-సహో.ఎ.అప్పారావ్ & సహోదరి సుజానా వెస్టన్**
**కూకట్‌పల్లి - సహో.జి.సందీప్ & సహోదరి సుమ సింధూరి**
**స్టాఫ్ ఆన్ ప్రొబేషన్: హైదరాబాద్ - సహో. రాజ్ కుమార్**

**సనత్‌నగర్:** విద్యార్థులు, గ్రాడ్యుయేట్లకు దేవుడు అనుగ్రహిస్తున్న కాపుదలను బట్టి స్తుతించండి.

సింగిల్ గ్రాడ్యుయేట్ల వివాహాలు, బ్రదర్ పీటర్ ఉద్యోగం నిమిత్తం ప్రార్థించండి.

**విద్యానగర్:** గ్రాడ్యుయేట్ల కుటుంబాలకు దేవుని కాపుదల, సిస్టర్ సుధా రాజశేఖర్‌కు దేవుడు అనుగ్రహించిన ఉద్యోగమును బట్టి స్తుతించండి.

బాలురు, బాలికలు పరిచర్యలో చురుకుగా పాల్గొనునట్లు, బ్రదర్ జాన్ భూషణం, బ్రదర్ రాజశేఖర్ వేరే గృహమునకు మారదానికి, అందరి ఆత్మీయ ఎదుగుదలకై ప్రార్థించండి.

**కూకట్‌పల్లి:** క్రమంగా జరుగుచున్న బైబిల్ స్టడీస్, కాంట్రిబ్యూషన్ పంపించుటను బట్టి స్తుతించండి.

మార్చి నుండి భౌతిక సమావేశాలు, రానున్న కార్యక్రమాలు, విద్యార్థులు ఇంటి దగ్గర విశ్వాసమును కాపాడుకొనుటకు, వారిని మెంటరింగ్ చేయుటకు, మౌన ధ్యాన సమయాన్ని క్రమంగా కలిగియుండుటకు, అవివాహిత గ్రాడ్యుయేట్ల భవిష్యత్తు నిమిత్తం ప్రార్థించండి.

**హైటెక్ సిటీ:** క్రమంగా జరుగుచున్న ఇజియఫ్, సిస్టర్ రమ్యకు దేవుడు అనుగ్రహించిన కుమారుని బట్టి స్తుతించండి.

నిఫ్ట్, ఉర్దు యూనివర్శిటీ, ఇంటర్ కార్పొరేట్ కళాశాలలు, శ్రీ వెంకటేశ్వర కళాశాలలను గెలుచునట్లు, నూతనంగా వివాహం చేసుకున్న వారు కుటుంబంగా స్థిరపడునట్లు, సిస్టర్ సాహితి, సిస్టర్ షారోన్‌ల వివాహం, బ్రదర్ నాగయ్య బ్రదర్ శ్రీకాంత్, బ్రదర్ శ్యాంసన్ ఉద్యోగాల కొరకు, బ్రదర్ కళ్యాన్‌కు నడుము నొప్పి నుండి స్వస్థత నిమిత్తం ప్రార్థించండి.

**రామాంతపూర్:** దేవుడు అనుగ్రహిస్తున్న కాపుదలను బట్టి స్తుతించండి.

విద్యార్థుల పరీక్షలు, క్రమంగా బాలుర బైబిల్ స్టడీస్ జరుగునట్లు, జోన్స్‌లోని పిల్లల కొరకు, కుక్క కాటుకు గురైన సిస్టర్ మాధవి నాగరాజుకు స్వస్థత, సిస్టర్ జయకుమారి, బ్రదర్ చైతన్య ఆరోగ్యం కొరకు ప్రార్థించండి.

**సైనిక్‌పురి:** జరిగిన బ్రదర్ వీరేష్ వివాహం, క్రమంగా జరుగుచున్న ఇబియస్‌ను బట్టి స్తుతించండి.

బైబిల్ స్టడీస్, యంపిసిలు క్రమంగా జరుగునట్లు, అవివాహిత గ్రాడ్యుయేట్ల కొరకు, కోవిడ్ పాజిటివ్ వచ్చిన బ్రదర్ ఆనంద్ తండ్రి గారికి స్వస్థత, టైఫాయిడ్ జ్వరంతో బాధపడుచున్న బ్రదర్ వీరేష్ కొరకు ప్రార్థించండి.

**సికింద్రాబాద్:** జిఐఓఇ హాస్టల్స్ తెరచినందుకు, ఇ.యు విద్యార్థులకు హాస్టల్‌లో సీటు లభించదాన్ని బట్టి స్తుతించండి.

జిఐఓఇ క్యాంపస్‌లో ప్రేయర్ సెల్ పారంభించునట్లు, 3, 5 సెమిస్టర్ పరీక్షలు, బాలికల బిబియస్ సమర్థవంతంగా జరుగునట్లు ప్రార్థించండి.

**బిహెచ్ఇఎల్:** ఆన్‌లైన్ బైబిల్ స్టడీస్ అర్థవంతంగా, క్రమంగా జరుగునట్లు, నూతన బాలుర పరిచయాల కొరకు, మెంటరింగ్ ఫలభరితంగా జరుగుటకు, ఔట్‌గోయింగ్ విద్యార్థుల భవిష్యత్తు, బ్రదర్ సాలుబాబు కుమార్తె, బ్రదర్ మణికంఠ కుమారుని ఆరోగ్యం నిమిత్తం, సిస్టర్ మెర్సీ ఆరోగ్యం, సుఖప్రసవం కొరకు ప్రార్థించండి.

**అగ్రికల్చరల్ యూనివర్శిటీ:** బ్రదర్ సత్యనారాయణ. సిస్టర్ ప్రియదర్శిని, బ్రదర్ పవన్‌లకు వచ్చిన పదోన్నతిని బట్టి స్తుతించండి.

బ్రదర్ రాయ్ ఎడమ కాలి నొప్పి, సిస్టర్ ఆశ భుజం నొప్పి, సిస్టర్ దీప కోర్టు సమస్య, బ్రదర్ కళాధర్ బదిలి, మూడు యూనివర్శిటీలలో జరుగుచున్న పరిచర్య, సిస్టర్ రోహిణి ఆరోగ్యం నిమిత్తం ప్రార్థించండి.

**హెచ్‌సియు:** ఫిబ్రవరి 13న జరిగిన సైన్స్ టాక్‌ను బట్టి స్తుతించండి

బైబిల్ స్టడీస్, యంపిసిలు క్రమంగా జరుగునట్లు, విద్యార్థుల చదువులు, రీసర్చ్ స్కాలర్స్ వర్క్, నూతన విద్యార్థుల పరిచయాలు, క్రొత్త తరం నాయకులను సిద్ధం చేయునట్లు, సైన్స్ టాక్‌కు హాజరైనవారి ఫాలో అప్ నిమిత్తం ప్రార్థించండి.

**జీడిమెట్ల:** విద్యార్థులు, గ్రాడ్యుయేట్స్‌ల నూతన పరిచయాలను బట్టి స్తుతించండి.

బైబిల్ స్టడీస్ క్రమంగా, అర్థవంతంగా జరుగునట్లు. విద్యార్థుల పరీక్షలు, ఫలితాలు, అందరూ దర్శనం కలిగి పనిచేయునట్లు, తెరవబడిన హాస్టల్స్ కొరకు ప్రార్థించండి.

**ఓయు:** జరుగుచున్న బిబియస్‌లు, విద్యార్థులకు వచ్చిన మంచి ఫలితాలు, యూనివర్శిటీలో సీటు వచ్చిన విద్యార్థులను బట్టి స్తుతించండి

పరీక్షలు రాస్తున్న విద్యార్థుల కొరకు, ఇబియస్‌లు ప్రారంభమగునట్లు, సిస్టర్ అరుణ భారతి కుమారుని జేఇఇ పరీక్ష, సిస్టర్ మెర్సీ ఆరోగ్యం తర్వగా కోలుకొనునట్లు ప్రార్థించండి.

**బోయినపల్లి:** బ్రదర్ క్రిష్ణయ్య ఆరోగ్యం బట్టి స్తుతించండి

బ్రదర్ క్రిష్ణయ్య ఆరోగ్యం, సిస్టర్ కెజియా మోసెస్ తల్లిగారి ఆరోగ్యం, జస్టిన్ నాలుగవ సెమ్ పరీక్షలు, నిశ్వాంత్, కారల్ పరీక్షలు, సిస్టర్ శారా రమణయ్య ఉద్యోగం, బ్రదర్ దినకర్, సిస్టర్ పార్వతిల కుమారుడు జస్విన్ ఎదుగుదల నిమిత్తం ప్రార్థించండి.

**వికారాబాద్:** భౌతిక బైబిల్ స్టడీస్ సమావేశాలు ప్రారంభించుటను బట్టి స్తుతించండి.

వన్ డే గాస్పెల్ కార్యక్రమమునకు హాజరైన విద్యార్థుల కొరకు, మైక్రో ప్రేయర్ సెల్స్ క్రమంగా జరుగునట్లు, విద్యార్థులు దర్శనం కలిగి పరిచర్యలో కొనసాగునట్లు ప్రార్థించండి

**ఐడిపియల్:** భౌతిక సమావేశాలు ప్రారంభించుటను బట్టి, క్రమంగా కాంట్రిబ్యూట్ చేస్తున్న దాని బట్టి స్తుతించండి

విద్యార్థుల పరీక్షలు, ఆత్మీయ ఎదుగుదల, సిస్టర్ సౌజన్య సుఖ ప్రసవం, బాలికల పరిచర్య, సింగిల్ గ్రాడ్యుయేట్స్ కొరకు, ఇజియఫ్, ప్రేయర్ సెల్స్, బైబిల్ స్టడీస్ క్రమంగా జరుగునట్లు ప్రార్థించండి.

**హయత్‌నగర్:** సిస్టర్ చిన్నారికి కాలి గాయం నుండి స్వస్థత, బ్రదర్ పాల్ ప్రభుత్వ ఉద్యోగం, బ్రదర్ కోటేశ్వరరావు ఆత్మీయ ఎదుగుదల, పూర్తి జీతం కొరకు, సిస్టర్ బ్యూలా సుఖప్రసవం, లేడి గ్రాడ్యుయేట్స్ అవసరత, బైబిల్ స్టడీస్ క్రమంగా జరుగునట్లు ప్రార్థించండి.

## తూర్పు తెలంగాణ

**రీజినల్ కో-ఆర్డినేటర్: సహో.వేణు**
**డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్:**
**ఖమ్మం - సహో.దయాకర్**
**వరంగల్ - సహో.యం.అనీల్**
**స్టాఫ్: నూతన స్టాఫ్ కొరకు ప్రార్థించండి**

**వరంగల్:** బ్రదర్ వేణు, సిస్టర్ ప్రశాంతిలకు దేవుడు అనుగ్రహించిన కుమార్తెను బట్టి, స్టాఫ్ రాజేష్ కుటుంబాన్ని హైదరాబాద్‌కు క్షేమంగా చేర్చినందుకు స్తుతించండి.

యంపిసిలు, బైబిల్ స్టడీస్ క్రమంగా జరుగునట్లు, సిస్టర్ లత తండ్రి గారు పూర్తిగా స్వస్థపడునట్లు, పరీక్షలు రాస్తున్న విద్యార్థుల కొరకు, సిస్టర్ ప్రశాంతి పాపకు మంచి ఆరోగ్యం, నూతన కమిటీ, నూతన స్టాఫ్ కొరకు, సింగల్ గ్రాడ్యుయేట్స్ వివాహాల నిమిత్తం ప్రార్థించండి.

## Premier Institutes

1. Praise God for regular BBS at IIT Hyderabad every Saturday at 6 pm.
2. Praise God for the student initiative at IIT and for good motivation from Staff Bro.Prabhakar's family.
3. Praise God for students from URDU University (MANUU), BITS who are attending IIT BBS over zoom.
4. Pray for good ministry at IIT Hyderabad, exclusive BBS and EBS at URDU University, BITS, EFLU, NALSAR.

## Urban Students Department

1. Praise God for regular BBS at Tarnaka on Saturdays and Kompally on Sundays.
2. Praise God for Christian home department's initiative for Teens ministry.
3. Praise God for evangelistic effort for teens and follow up conducted state wide.
4. Pray for God's guidance in starting new Teens/English/Local level Bible studies for Central Telangana region.

## Friends of International students

1. Praise God for Seekers/BBS happening on Thursdays.
2. Praise God for the efforts of Bro. Prakash Rapaka and Staff Bro. Rajkumar in doing the ministry at the grassroots level.
3. Praise God for students who went to their home countries with cherishing memories bagged in their hearts through the ministry of UESI in Hyderabad.
4. Pray for regular EBS and BBS and for student's picnic.

## Friends of Neighbors cell

1. Praise God for monthly Neighbors prayer.
2. Praise God for monthly equipping program.
3. Praise God for a believing student contact at Urdu university.
4. Pray for Neighbors in the university may be reached out, Urdu University is of 90% Neighbors students.




# కుటుంబంలో ఆర్థిక నిర్వహణ

– యం.జయనేంద్ర కుమార్

క్రైస్తవ వివాహంలో చేసే ప్రమాణాలలో ఒకటి "కలిమియందును లేమియందును... మరణము మనలను ఎడబాపు వరకు ప్రేమించి సంరక్షిస్తానన్న వాగ్దానం. అయితే కుటుంబంలో ఎక్కువ శాతం గొడవలు జరిగేవి డబ్బు విషయంలోనే. కనుక ధనాన్ని వినియోగించే విషయంలో స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలి.

## 1. యేసు మరియు ధనం

యేసు ప్రభువు దేవుని రాజ్యం తరువాత ఎక్కువ సార్లు ప్రస్తావించింది డబ్బు గురించే.

లూకా 12:13-21లో ధనవంతుడైన ఒక రైతును గురించిన ఉపమానం చూస్తాం. కష్ట జీవి, మంచి ప్రణాళిక ఉన్న వ్యక్తి. చాలా పండించి వాటిని నిలువ ఉంచడానికి కొట్లు కట్టించాడు గాని తన గురించే ఆలోచించాడు. అనేక సం॥రాలు హాయిగా, సుఖంగా బ్రతకడానికి తగినంతగా సమకూర్చుకున్నానను కున్నాడు, కాని దేవుడు ఈ రాత్రికే చనిపోతావన్నాడు.

### నేర్చుకోదగిన ముఖ్యసూత్రం

సంపద అంతా దేవునికే చెందినది – హగ్గయి 2:8

సంపద అంతా దేవుని వరం – ద్వితి 8:18

దేవుడు మనలను గృహనిర్వాహకులుగా చేసాడు – మత్తయి 25:14, 19

### మనకు దేవుడు ఇచ్చే ఉపదేశం

లూకా 16:13, "మీరు దేవునిని సిరిని ప్రేమించలేరు".

మత్తయి 6:21, "మీ ధనమెక్కడ ఉండునో అక్కడనే మీ హృదయముండును"

## 2. ధనాన్ని నిర్వహించుట ఏట్లు?

♦ పరలోకంలో మీ ధనాన్ని కూర్చుకొనుడి

మత్తయి 6:19-21, "భూమి మీద మీ కొరకు ధనము కూర్చుకొనవద్దు. ఇచ్చట తుప్పాయు, చిమ్మెట తినివేయును. దొంగలు కన్నం వేసి దొంగలించెదరు. పరలోకమున మీ కొరకు ధనము కూర్చుకొనుడి. అచ్చట చిమ్మెటయైనను, తుప్పైనను దానిని తిని వేయదు."

♦ చింత మీద విజయం పొందుట నేర్చుకొనుడి

మత్తయి 6:25-34, "ఏమి తిందుమో, ఏమి త్రాగుదుమో అని మీ ప్రాణము గురించి ఏమి ధరించుకొందుమో అని మీ శరీరము గురించి గాని ఆలోచించుకొనకుడి... మీరు ఆయన నీతిని రాజ్యమును మొదట వెదకుడి".

♦ లోభత్వం కలిగియుండకుడి

ధనాపేక్ష సమస్త కీడులకు మూలం. మనం గమనించవలసింది ధనం సమస్త కీడులకు మూలం కాదు, గాని ధనాపేక్ష సమస్త కీడులకు మూలం.

గేహాజీ జీవితం చూడండి. ధనం కోసం ఆరాటపడి

నయమాను దగ్గరకు వెళ్ళి, మోసపూరితంగా ధనాన్ని సంపాదించాడు గాని ఎలీషా గద్దించిన తరువాత, గెహజీ శరీరం కుష్టుతో నిండింది. (2 రాజు 5:21-27).

ఆకాను ధనాపేక్ష చేత ప్రాణాన్ని పోగొట్టుకున్నాడు. అననీయ సప్పీరా దేవునిని మోసగించబోయి ప్రాణాలు పోగొట్టుకున్నారు (అపో 5:1-6)

"అక్రమంగా సంపాదించేవారు, వారి జీవితంలో కీడు చూడకమానరు'' అని దేవుని వాక్యం సెలవిస్తుంది.

**♦ తృప్తికలిగియుండుట నేర్చుకోవాలి**

'తృప్తికి మించిన ఆస్తి లేదు'. దేవుడు మనకిచ్చిన దానితో తృప్తిపడడం నేర్చుకోవాలి. ఆయన మనకిచ్చిన వాటిని బట్టి దేవునికి కృతజ్ఞత తెలిపేవారంగా ఉండాలి.

**♦ త్యాగ పూరితంగా యివ్వడం నేర్చుకోవాలి.**

దేవుని సేవకు, మన చుట్టూ ఉన్న పేదవారికి, అవసరతలో ఉన్నవారికి మన దాతృత్వం ద్వారా యేసును మన జీవితంలో చూపగలం (2 కొరింథీ 8:1-5).

## 3. ధనాన్ని నిర్వహించుట

మన కుటుంబాలలో ధనాన్ని సరియైన రీతిలో ఉపయోగించడానికి చక్కటి ప్రణాళిక వేయాలి.

మనకొచ్చిన డబ్బును మూడు రకాలుగా విభజించవచ్చు.

ఎ. దేవుని పని కొరకు

బి. కుటుంబం కొరకు

సి. అభాగ్యులకు కొరకు

### ఎ) దేవుని పని

దేవుని పరిచర్య కొరకు, దేవుడు మనకిచ్చిన దానిలో నుండి కృతజ్ఞతతో దేవునికివ్వడం.

"నీ రాబడి అంతటిలో ప్రథమ ఫలమును, నీ ఆస్తిలో భాగమును ఇచ్చి యెహోవాను ఘనపరచుము" (సామె 3:9,10).

"సణుగుకొనకయు బలవంతముగా కాకయు ప్రతివాడును తన హృదయములో నిశ్చయించుకొనిన ప్రకారము ఇయ్యవలెను; దేవుడు ఉత్సాహముగా ఇచ్చువానిని ప్రేమించును" (2 కొరింథీ 9:7).

**జాన్ వెస్లీ**

30 పౌండ్లు జీతం వచ్చినప్పుడు, 28 పౌండ్లు ఖర్చుపెట్టుకొని 2 పౌండ్లు దేవుని సేవకిచ్చాడు.

60 పౌండ్లు జీతం వచ్చినప్పుడు, 28 పౌండ్లు ఖర్చుపెట్టుకొని మిగిలినవి దేవుని సేవకిచ్చాడు.

120 పౌండ్లు జీతం వచ్చినప్పుడు, 28 పౌండ్లు ఖర్చుపెట్టుకొని మిగలనవి దేవుని సేవకిచ్చాడు.

అందుకనే మనం దేవుని సేవకు ఎంత యివ్వగలమో హృదయపూర్వకంగా సంతోషంగా యివ్వడం నేర్చుకోవాలి.

దశమభాగం దేవుని పరిచర్యకివ్వడం మంచి అలవాటు. అది మన ఆర్థిక నిర్వహణలో ఒక భాగం. అయితే ఆ మిగిలిన 90% ని మన ఇష్టానుసారంగా కాదు గాని, దేవుని చిత్తానుసారంగా ఖర్చు చేయాలి. 'ప్రభువా, ఎలా ఖర్చు పెట్టమంటావు' అనే ప్రార్థన మన జీవితాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

**దేవుని ప్రజలకు**

"వాక్యోపదేశము పొందువాడు, ఉపదేశించువానికి మంచి పదార్థములలో భాగమియ్యవలెను" (గలతీ 6:6).

**ఆతిథ్యం**

"ఆతిథ్యం చేయమరవకుడి దాని వలన కొందరు ఎరుగకయే దేవదూతలకు ఆతిథ్యము చేసిరి" (హెబ్రీ 13:1).

### బి) కుటుంబం కొరకు

మనకు సంపాదించే ధనంలో కొంత భాగం కుటుంబం కొరకు ఖర్చుచేయాలి.

మనకొచ్చే డబ్బును

1. దశమ భాగం - దేవుని పరిచర్యకు
2. నెలవారి ఖర్చులు - ఇంటి అద్దె, పిల్లల స్కూల్ ఫీజులు, కరెంట్, వంట సరుకులు, మందులు, ఫోన్, పన్నులు...
3. అనుకోని ఖర్చులు - బంధువులు, పండగలు, పెళ్ళిళ్ళు...
4. ఖరీదైన ఖర్చులు - కారు, బైకు, టీవీ, ఫర్నిచర్...
5. అవసరమే గాని ఎక్కువ ఖర్చు - ఇల్లు, పిల్లల పెళ్ళి...
6. భవిష్యత్తుని దృష్టిలో ఉంచుకొని - ఎల్ఐసి, పిపియఫ్, ఫిక్స్‌డ్ డిపాజిట్స్...

మన ధనాన్ని సరిగ్గా ప్రణాళిక చేసుకుంటే, చాలా ఇబ్బందుల నుండి తప్పించుకుంటాం.

**అప్పులు**

అప్పుల విషయంలో జాగ్రత్త
శక్తికి మించి అప్పుచేయకూడదు
మన:శాంతిని తీసివేసేది అప్పు
"అవసరం లేని దానిని అప్పు చేసికొంటే,
అవసరమైన దానిని అమ్మి అప్పు తీర్చవలసి
వస్తుందేమో జాగ్రత్త"
"కోటీశ్వరుడు బికారిలా ఉండవచ్చేమోకాని,
బికారి కోటీశ్వరుడిలా ఉండకూడదు"
"తృప్తికి మించిన ఆస్తి లేదు"

**ఆచరణాత్మక సూచనలు**

- దేవుడిచ్చిన జ్ఞానంతో భార్యభర్తలు కలిసి ఆర్థిక ప్రణాళికను చేయాలి.
- దేనికి ప్రాముఖ్యత యివ్వాలో నిర్ణయించుకోవాలి.
- యుక్త వయస్సు పిల్లలను కూడా ప్రణాళికలో భాగస్వాములను చేయాలి.
- కనీసం 10% ధనాన్ని పొదుపు పథకాలలో వేయాలి.
- మీ ధనాన్ని వడ్డీకి త్రిప్పవద్దు.
- అప్పులు, క్రెడిట్ కార్డ్ విషయంలో జాగ్రత వహించాలి.
- మార్కెట్‌లో లభించే ఆఫర్స్‌కు ఆకర్షితులవ్వకండి, అవసరమా కాదా అని ఆలోచించండి.
- ఇంటిలోని ప్రతి ఒక్కరికి పాకెట్ మనీని కేటాయించాలి.
- భార్యాభర్తలలో ఎవరు ఆర్థిక నిర్వహణ బాగా చేస్తే వాళ్ళే చేయాలి.
- పేద వాళ్ళకు క్రమంగా సాయం చేయాలి.
- ధనం మిమ్మలను పరిపాలించనివ్వకండి.
- మీకన్నా ధనవంతులతో పోల్చుకోకండి.
- దేవుని చిత్తానుసారంగా మీ ధనాన్ని ఖర్చు చేయండి.

**సి) అభాగ్యుల కొరకు**

'బీదల పట్ల కనికరం' అనేది దేవుని లక్షణం. మనం పేదలను కనికరించడం దేవునికి ఇష్టం.

"బీదలను కనికరించువాడు యెహోవాకు అప్పు యిచ్చువాడు" (సామె 19:17).

"బీదలను కనికరించువాడు యెహోవాను ఘనపరుచువాడు" (సామె 14:31).

**ఇచ్చునప్పుడు ఎటువంటి దృక్పథం కలిగి ఉండాలి**

1. ఎంత యిచ్చామన్నది కాదు, ఎలా యిచ్చామన్నది ముఖ్యం.
2. మన లెక్కలు వేరు, దేవుని లెక్కలు వేరు. కానుక పెట్టెలో ధనవంతులు కానుకలు వేస్తున్నారు. ఒక బీద విధవరాలు రెండు కాసులు వేసింది. "అందరికంటే ఆ బీద విధవరాలు ఎక్కువ వేసింది" అని అన్నాడు యేసు ప్రభువు. ఏందుకంటే వారు తమ సమృద్ధిలో నుండి వేస్తే, ఆవిడ తన లేమిలో తనకు కలిగిన జీవనమంతా వేసింది (లూకా 21:1-4).

**4. మన చేతిలో సరిపడ్డా డబ్బులు ఎప్పుడు ఉండవంటే**

1. మనం దేవుని పరిచర్యకు యివ్వనప్పుడు
2. సరియైన ప్రణాళిక లేనప్పుడు
3. అవసరతలకు, దర్జాలకు తేడా తెలియనప్పుడు
4. అత్యాశ, ధనాపేక్ష ఉన్నప్పుడు
5. చెడ్డ స్నేహితులున్నప్పుడు
6. తృప్తి లేనప్పుడు

**5. మన జీవితాలకు సహాయపడే ప్రార్థన**

**ఆగూరు ప్రార్థన**

"వ్యర్థమైనవాటిని అబద్ధములను నాకు దూరముగా నుంచుము పేదరికమునైనను ఐశ్వర్యమునైనను నాకు దయ చేయకుము తగినంత ఆహారము నాకు అనుగ్రహింపుము. ఎక్కువైనయెడల నేను కడుపు నిండినవాడనై నిన్ను విసర్జించి - యెహోవా యెవడని అందునేమో లేక బీదనై దొంగిలి నా దేవుని నామమును దూషింతునేమో" (సామె 30:8-9).

మనం ఆర్థిక విషయాల మీద ఏర్పరచుకునే అవగాహన మీద మన యధార్థత ఆధారపడి ఉంటుంది. ధనాపేక్ష సమస్త కీడులకు మూలం అని పౌలు భక్తుడు చెప్పింది ముమ్మాటికి నిజం.

మనమీలోకములోనికి ఏమీ తేలేదు... ఏమీ తీసుకెళ్ళం

ధనవంతులగుటకు అపేక్షించువారు... శోధన, ఉరి, దురాశలో పడతారు

ధనాపేక్ష సమస్త కీడులకు మూలం... విశ్వాసం నుండి తొలిగిపోతారు

ధనవంతులైనవారు... గర్విష్ఠులు కాక, అస్థిరమైన ధనమునందు నమ్మిక ఉంచక, దేవుని యందు నమ్మిక ఉంచాలి

ధనవంతులు... మేలు చేయువారుగా, సత్క్రియలు చేయువారుగా, ఔదార్యము గలవారుగా, తమ ధనములో ఇతరులకు పాలిచ్చేవారుగా ఉండాలి (1 తిమో 6:6-10, 17).

మన కుటుంబాలలో ఆర్థిక క్రమశిక్షణతో కూడిన ఆర్థిక నిర్వహణ కలిగియుండాలి. అప్పుడే శాంతి సమాధానాలు మన గృహాలలో నెలకొంటాయి. తద్వారా దేవునికి మహిమ తెచ్చేవారంగా ఉంటాం. దేవుడు అట్టి కృపను మనందరికి ప్రసాదించాలని నా ప్రార్థన •

---

**యం.జయనేంద్ర కుమార్,** రిటైర్డ్ హెచ్‌ఓడి ఆఫ్ జువాలజీ మరియు గుడివాడలో గ్రాడ్యుయేట్‌గా ఉంటున్నారు







# JOGIPET




- Ch. PRABHAKAR RAO

## General Information

Students Population: 10000 (Aprox)
No. of Colleges : 08

## Jogipet is a Historical Place

Jogipet is the place where the first Prathamandhra Mahasabha was formed to oppose Nizam's tyranny. Jogipet has earned a prominent place in the Medak district. The Prathamandhra Mahila Mahasabha, chaired by Nadimpally Sundaramma, is also being held at Jogipet.

## The Library Movement at Nizam's Time ...

Leaders of the then liberation movement launched the library movement to create awareness to people about the Nizam's tyranny.

## The Clock Tower

In the middle of the gates on the four sides of the village, a clock tower was built in the 18th century during the reign of Asaf Zahi.

## The Kings

The kings of Shouryavanshareddy, ruled Jogipet as their capital of with the name of Andhol. Jogipet is one of the historical places of the region yet a to a large extent, an undeveloped town even today. Many students from nearby villages come to Jogipet for their studies. CSI, Methodist and Hebron churches were established in and around Jogipet.

## Brief History of EU ministry at Jogipet

In the united Medak district, EU Ministry was first started at Jogipet. God brought Mr.A.S Isaac during 1982-1983. God used him to do excellent pioneering ministry at Jogipet and in the Medak district as well. As a fruit of his ministry many students came to know the Lord. Some of them became church pastors and many are involving in the ministry as graduates.

- Staff Br.Brahmaiah did remarkable pioneering ministry at Jogipet.

- Former Staff Br.Obelesh along with Medak pioneering cell continued the efforts to establish ministry.
- Single Graduates (2012-2017) Mr.Raju Reddy, Krishna, Ambadas made efforts to establish the ministry. They started EBS, BBS Cells, conducted retreats, and also sent students to E-Camps, DT camps.
- Sangareddy EGF and our family have been making outreach ministry efforts for Jogipet.

**Prayer Points**

1. Pray to God that He may send single graduates and families to Jogipet.
2. We may get local students and graduates contacts.
3. We may get a venue to conduct our bible studies / our gatherings (after this Covid 19 pandemic).
4. SRD Graduates, MPC and our family to keep best efforts to the establishment of ministry.
5. God willing Mr.Raju Reddy SRD graduate family wants to establish Junior College at Jogipet (due to Covid 19 it has been delayed).
6. GOD's Protection from opposition / anti-Christian groups (these groups are more in this place) •

---

**Ch. PRABHAKAR RAO, Staff, Sanga Reddy**

♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦

# TESTIMONY

I am Spandana from Kukatpally zone. I hail from Khammam district. God has been gracious to me from my childhood. God started separating from people with wicked thoughts. And when I recieved salavtion at the age of 15, God also redeemed me from my fears and helped me overcome my scary imagination which was a replica of what I watched in TV.

During my B.Tech days, I went through many confusions. I had a dilemma whether to dance in the college event or not. I had difficulty in choosing what I can do and where I can go. I compromised with the world as there was no spiritual growth.

But God didn't give up. He planned M.Tech seat for me at JNTUH because he did not want me to get stuck in this confused state. He led me to the deepest waters where I was all alone and there was no one else to help me. All I can see is 'God' alone. At that point, I encountered God and opened my eyes. I realised that I was fearfully and wonderfully made by Him, that Iam His child and I should live for His glory. This led me to true submission to God and put an end to all my confusions.

God introduced EU to me which aided in my spiritual growth. In my life, EU is that oil, which makes the burning flame burn more and more. God used EU to reveal the gifts and talents He gave me. He helped me overcome fears and use those talents for His glory. He trained me there to train some children at my home town (Mt 24:25). His plans are so mighty and now, I 'Spandana in Christ' say that I am strong. (Joel 3:10) because He has made this weak one strong •



---

**Spandana, completed M.Tech and is preparing for competitive exams**



జీవిత గాథ

# యు.ఇ.యస్.ఐ లో విరిసిన కమలం

## డా.యన్. కమల కుమారి

నీ చిరునవ్వు ఒక ఆదరణ
నీ ప్రేమ ఒక ప్రేరణ
నీ ఆత్మీయత అపురూపం
నీ అభిమానం అపూర్వం
నీ జీవితం మాకొక మాదిరి
నీ దాతృత్వం మాకొక సవాలు
నీవు లేవంటే గుండెల నిండా దిగులు
నీకిదే మా కన్నీటి వీడ్కోలు...

– డా. మెర్సి సుజాత

– రూత్ వినయ్

ట్రైకాన్ జనవరి 2020లో కమలకుమారి అక్కను కలిసినప్పుడు "చాలా బలహీనంగా ఉన్నారు, ఎలా వచ్చారు?" అని అడిగాను, "అందరినీ చూడాలని ఉంది, మా ఇంటికి ఎదురుగానే బస్సులు వెళ్తాయి, ఎక్కి వచ్చేశాను" అని చాలా మామూలుగా చిరునవ్వుతో సమాధానం ఇచ్చారు. యు.ఇ.యస్,ఐ కుటుంబం అన్నా, పరిచర్య అన్నా ఆమెకు ఉన్న ప్రేమ అలాంటిది. ఎప్పుడూ ఎంతో ఉత్సాహంతో విద్యార్థులతో, గ్రాడ్యుయేట్స్‌తో సన్నిహితంగా ఉంటూ ఎందరో విద్యార్థులకు ఆత్మీయ తల్లిగా, అందరికీ ప్రియమైన పెద్ద అక్కగా తెలుగు రాష్ట్రాల యు.ఇ.యస్.ఐ సభ్యుల గుండెల్లో నిలిచిపోయారు. అధ్యాపకురాలిగా, బోధకురాలిగా, చక్కని గాయకురాలిగా మరెన్నో సామర్థ్యాలతో, అంతకు మించిన దాతృత్వంతో ప్రభువు పరిచర్యలో తన పరిమాళాన్ని వెదజల్లి నిత్యుడైన క్రీస్తు సన్నిధికి పయనించారు.

### దేవునితో పరిచయం

తన కుటుంబంలో ఆరవ కుమార్తెగా జన్మించడాన్ని బట్టి ఎంతో సంతోషించారు సిస్టర్ కమల. "ఆరవ దినాన మానవుని సృష్టి జరిగిందని, ఆరవ సంఖ్యకు అర్థం ఉందని" ఆమె నమ్ముతారు. ఒక ఒంటరి మహిళ పరిపూర్ణత కలిగిన స్త్రీగా, దేవుడనుగ్రహించిన సామర్థ్యాలతో ఆయన దృష్టిలో ఘనమైన జీవితాన్ని జీవించడానికి కృప చూపాడు. ఐదవ తరగతి వరకు తన గ్రామంలోనే విద్యనభ్యసించి 6 నుంచి 10వ తరగతి వరకు మచిలీపట్నంలోని శాంతి స్కూల్ నందు విద్యాభ్యాసం చేసారు. పదవ తరగతిలో ఆమె మరో విద్యార్థిని

మాత్రమే ఆ స్కూల్ నుండి ఉత్తీర్ణులయ్యారు. ఇంటర్, డిగ్రీలను నేషనల్ కళాశాలలో చదివారు. తాను బి.కామ్ చదివే సమయంలో ఆమె తండ్రి మరణించారు. అయినప్పనటికీ డిగ్రీ పాసవ్వడమే కాకుండా, షార్ట్‌హ్యాండ్ టైపింగ్‌లో కూడా ఉత్తీర్ణులయ్యారు. వైజాగ్ నందలి ఆంధ్ర యూనివర్సిటీలో అప్లైడ్ ఎకనామిక్స్‌లో ఎమ్.ఎ చదవడానికి ప్రవేశం లభించింది. అక్కడే 1984లో ఇ.యు పరిచయం అయ్యింది. దేవుడు తన జీవితం పట్ల గొప్ప ప్రణాళిక కలిగి ఉన్నాడని ఆమె అర్థం చేసుకున్నారు. తాను అప్పటికే మచిలీపట్నం సి.యస్.అజరయ్య గారి ఆధ్వర్యంలో నిర్వహించబడిన క్యాంపులో యేసు క్రీస్తును తన స్వంత రక్షకునిగా స్వీకరించినప్పటికీ, మరలా విజయనగరంలో జరిగిన ఇ–క్యాంపులో దేవుడు ఆమెతో మాట్లాడాడు. "నేను ఏమై ఉన్నానో అది దేవుని కృప, నేను యు.ఇ.యస్.ఐలో పోషించబడ్డాను" అని ఆమె అంటారు. నశించేపోయే విద్యార్థుల పట్ల భారాన్ని దేవుడు ఆమెకు కలుగజేసాడు.

**పరిచర్య పట్ల భారం**

గీతం ఇంజనీరింగ్ కళశాలలో పార్ట్ టైం లెక్చరర్‌గా పనిచేస్తూ, ఎకనామిక్స్‌లో పిహెచ్‌డిని కొనసాగించారు. ఆ దినాలలో ఎక్కువ సమయాన్ని దేవునితో గడుపుతూ పి.సి వర్గీస్, పి.అగస్టీన్ మొదలగు స్టాఫ్ బోధనల ద్వారా క్రైస్తవ సిద్ధాంతాలను నేర్చుకొన్నారు. క్రీస్తు నేర్పించిన సత్యాలు, వాక్యమనే పునాదితో ఆత్మీయంగా బలపడ్డారు. ఆమె వారంలో ప్రతిరోజు వైద్య కళాశాల, పాలిటెక్నిక్ కళాశాల, పీజీ కళాశాల ఇలా ఏదో ఒక ప్రదేశంలో బైబిల్ స్టడీ తీసుకొనేవారు. ఆదివారం సియస్ఐ సంఘంలో బాలికల బైబిల్ స్టడీ తీసుకొనేవారు. బైబిల్ స్టడీల ద్వారా అనేకులు దేవుని దగ్గరకు రావడం తనకు ఎంతో ఆనందాన్ని కలుగజేసేది. ఒక మారు కోటగిరి క్యాంపు సమయంలో పిహెచ్‌డి వర్క్ సమర్పించాల్సి వచ్చింది. తనకు మార్గం సరాళం చేయమని ప్రార్థించగా, అదే సమయంలో ఎపిపియస్‌సిలో గవర్నమెంట్ డిగ్రీ కాలేజీలో లెక్చరర్‌గా ఉద్యోగానికి నియామక ఉత్తర్వు వచ్చింది. 14 మంది తన క్లాస్‌మేట్స్ రాస్తే, తను మాత్రమే సెలెక్ట్ అయ్యింది. ఉద్యోగం గురించి ప్రార్థిస్తునే కోటగిరి క్యాంపుకు హాజరైంది. అక్కడ అపొస్తులుల కార్యాలు, రోమా గ్రంథ అధ్యయన తరగతులకు హాజరవ్వగలిగారు. ఉద్యోగం నిమిత్తం కొంచెం లంచం ఇవ్వాల్సి వస్తుందని కొందరు ప్రేరేపించినప్పటికీ ఆమె దానికి విముఖత చూపారు. అద్భుత రీతిగా ఆమెకు ఉద్యోగాన్ని దేవుడు అనుగ్రహించాడు.

తనకు మచిలీపట్నం లేదా విజయవాడలో తన తల్లికి, కుటుంబానికి దగ్గరగా ఉద్యోగం కావాలని దేవుని సన్నిధిలో ప్రార్థించగా, "నీకు ఉద్యోగం ఇచ్చిన దేవునికి, నిన్ను ఎక్కడ వాడుకోవాలో తెలియదా" అని ప్రశ్నించాడు దేవుడు. ఆమెతో యెహెూషువా 1:5 ద్వారా మాట్లాడాడు. మదనపల్లిలో నియామకం జరిగింది. రాయల్ అట్లాస్‌లో ఆ స్థలాన్ని గురించి చూసి తన అన్న గారితో కలిసి బయలుదేరింది. "నీవు వెళ్ళబోయే ప్రదేశంలో నీవు ఆశీర్వదించబడతావు" అని అప్పటి స్టాఫ్ కమాలాకర్ గారి ద్వారా వాగ్దాన విషయమై బలపర్చబడినారు. దర్శనం స్థిరపరచబడింది. దేవుని ఏర్పాటులోని ఉద్దేశం నెరవేర్చబడింది.

ఆమె పరిచర్యలో సమైక్య ఆంధ్ర, జాతీయ కమిటీలలో సభ్యురాలిగా కొనసాగింది. బాలికల పరిచర్యలో అభివృద్ధి కొరకు ఎంతో విరివిగా పనిచేసారు. రాష్ట్రంలోని అన్నీ ప్రాంతాలలోని గర్ల్స్ సెల్స్‌ను పర్యవేక్షిసూ బాలికల పరిచర్య విధివిధానాలను రూపొందించుటలో ఎంతో కృషి చేసారు. సదస్సులలో పేపర్ ప్రజెంట్ చేసారు.

**వృత్తిలో, పరిచర్యలో సమతుల్యత**

మదనపల్లి, అనంతపూర్, హిందూపూర్, గుంతకల్ మొదలగు ప్రాంతాలలో మిషనరీ వలె పనిచేయడానికి దేవుడు సహాయం చేసాడు. అనేక మంది విద్యార్థులు దేవుని తెలుసుకోవడానికి మరెంతో మంది గ్రాడ్యుయేట్లను బలపరచడానికి దేవుడామెను ఉపయోగించుకున్నాడు. ప్రిన్సిపాల్‌గా పదోన్నతి పొంది 5 సం॥లు కూకట్‌పల్లి డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్‌గా, తిరిగి విజయవాడలోని యస్ఆర్ఆర్ కళాశాల నందు ఎటువంటి సిఫార్సు లేకుండా బదలీ చేయబడి తన ఉద్యోగ విరమణ వరకు అక్కడే పనిచేసారు. 30 ఏళ్ళ ఉద్యోగ జీవితంలో ఆమె ఏనాడూ రాజీపడలేదు. ప్రేమ, పరిశుద్ధత కలిగి ప్రభువుతో కలిసి పరిచర్యలో పాటుపడ్డారు.

"ప్రభువు ప్రేమలోనే కనికరం, జాలి, దీర్ఘశాంతం కలిగి ఉంటాయి" అని ఆమె తెలిపేవారు. ఆమె తన తల్లి, సోదరుని (మానసిక వైకల్యం) బాధ్యతను తీసుకున్నారు. "వారిని చూడడం ద్వారా తాను ఎన్నో పాఠాలు నేర్చుకున్నానని, తనకు అన్నీ సందర్భాలలో ప్రోత్సాహాన్ని ఇచ్చి తనను ఆదరించే కుటుంబ సభ్యులకు తాను ఎల్లప్పుడూ ఋణపడి ఉంటానని'' చెప్తూ ఆమె వారిపట్ల తన ప్రేమను వెల్లడిచేసేవారు. ఇ.యు విద్యార్థులు, గ్రాడ్యుయేట్లు చూపించిన ప్రేమ వివిధ రూపాలలో దేవదూతల పరిచర్యగా తాను పొందానని ఆమె ఎప్పుడూ జ్ఞాపకం చేసుకుంటారు. తన పదవీ విరమణ అనంతరం తాను ఉద్యోగరీత్యా పనిచేసిన స్థలాలలో. పరిచర్య చేసిన ప్రాంతాలను తిరిగి దర్శించాలని ఆకాంక్షించేవారు.

నిరాడంబర జీవనశైలి, తగ్గింపు స్వభావం, గొప్ప మనస్సు కలిగి, ప్రభువునందు మాదిరియైన జీవితాన్ని జీవించి, సవాలు చేసే దాతృత్వాన్ని కలిగి ఎందరికో స్ఫూర్తి నిచ్చిన కమల కుమారి అక్క జీవితం మనకందరికీ మార్గదర్శకం•

**(పదవీ విరమణ మరియు తన అరవై సం॥రాల జన్మదినం సందర్భంగా సిస్టర్ కమల కుమారి గారి ఉపన్యాసం ఆధారంగా ఈ వ్యాసం వ్రాయబడింది).**

**రూత్ వినయ్,** గర్ల్స్ మినిస్ట్రీ డిపార్ట్‌మెంట్ సెక్రెటరీ మరియు కూకట్ పల్లిలో గ్రాడ్యుయేట్‌గా ఉంటున్నారు

కథానిక



# ప్రేమకు కొలబద్ద

– వి. శ్యామలా కృపారావు

ఈ మధ్య కాలంలో ఒక మిషన్స్ రిట్రీట్‌కు హాజరయ్యాను. దేవుడు చాలా స్పష్టంగా మాట్లాడుతున్నాడు నాతో.

“దేవుడెవరిని ముందు ఎరిగెనో, వారు తన కుమారునితో సారూప్యము గలవారవుటకు వారిని ముందుగా నిర్ణయించెను మరియు ఎవరిని ముందుగా నిర్ణయించెనో వారిని పిలిచెను; ఎవరిని పిలిచెనో వారిని నీతిమంతులుగా తీర్చెను; ఎవరిని నీతిమంతులుగా తీర్చెనో వారిని మహిమ పరచెను” రోమా 8:29.

ఇదే విషయాన్ని నేను డిటి క్యాంపుకు హాజరైనప్పుడు కూడా దేవుడు మాట్లాడాడు. ఇది అందరి కోసం సామాన్యమైన పిలుపని ఊరుకున్నా. కాని ఆయన నాతోనే స్పష్టంగా మాట్లాడుతున్నాడని ఆయనే నాకు అవగాహన పరుస్తున్నాడు.

ఇదంతా ఒకలాగుంటే, నా పరిస్థితి ఇంకోలాగుంది. నాకసలే మొహమాటం. క్రొత్త వారితో కలవలేను. కలిసి ఉండలేను. అంత తర్వగా పరిచయం చేసుకోలేను. మరి నా హృదయ పరిస్థితి దేవునికి తెలియదా? నాకున్న బలం, బలహీనతలు. ఆయనకు తెలుసు కదా! ఇంట్లో చూస్తే ఒక్కడ్నే కొడుకుని… నా తర్వాత చెల్లి. తన భారం, బాధ్యత నాదే! తన తల్లిదండ్రుల కోరిక కూడా ఇదే. ఆస్తిపాస్తులు లేకపోయినా, దేనికి కొరత లేకుండా పెంచారు అమ్మానాన్న. నేను ఒక మంచి విశ్వాసిగా ఉంటూ, ఉద్యోగం చేయాలని పరోక్షంగా సేవకు ఉపయోగకరంగా ఉండాలనేది వారి ఆశ. ఇప్పటి వరక నా ఆశ, కోరిక కూడా ఇదే. కాని దేవుడు స్పష్టంగా పిలుస్తున్నాడు తన సేవకు.

“మీ కన్నులెత్తి పొలములను చూడుడి

అవి ఇప్పుడే తెల్లబారి కోతకు వచ్చియున్నవి” యోహాను 4:35

భవిష్యత్తు పట్ల నాకున్న నిర్ణయాలకు, దేవుని ఉద్దేశాలకు మధ్య కొంచెం అలజడి, అశాంతికి లోనవుతున్నాను.

మిషనరీ స్టూడెంట్‌గా వెళ్ళడానికి ఆయన పిలుస్తున్నాడా? చదువు తర్వాత పూర్తికాల సేవకు పిలుస్తున్నాడా? ఇలా ఆలోచిస్తూ అలసటగా కళ్ళు మూసుకొన్న. నాపై ఎవరో ఆప్యాయంగా భుజం మీద చేయి వేసినట్లయ్యి గబుక్కున కళ్ళు తెరిచి చూస్తే ఎదురుగా ప్రశాంత్ అన్న. చాలా ప్రశాంతంగా నవ్వుతూ కనిపించాడు. అన్నని చూడగానే అప్పటి వరకు గూడు కట్టుకొని ఉన్న గుబులు ఆవిరి అయిపోయింది.

తమ్ముడూ! బాగున్నావా? మూడు రోజులు సెలవులు వచ్చాయి కదా! ఊరు వెళ్ళావేమో అనుకున్నా. నీకు కాల్ చేసాను అన్నాడు హాస్టల్ గదిని పరిశీలిస్తూ…

అవునన్న మా రూమెట్స్ ఇద్దరూ వెళ్ళారు. నేను కూడా వెళ్తాను. ఈ రోజు ల్యాబ్‌లో ఉండి మీ కాల్‌ను చూడలేదు, సారీ అన్నాను.

దాన్దేముందిలే తమ్ముడూ! నువ్వు ఎలా ఉన్నావు? కొంచెం అవిశ్రాంతంగా కనిపిస్తున్నావ్! ఒంట్లో బాగలేదా? అన్న ఆప్యాయతకు, ప్రేమకు కరిగిపోయి మనస్సులో ఉన్నదంతా అన్నతో పంచుకున్నా. ఎంత ఒపికగా, శ్రద్ధగా విన్నాడు అన్న. తమ్ముడూ! పిలుపు విషయంలో దేవుడు నీతో స్పష్టంగా మాట్లాడుతున్నాడు కనుక ఇంకా దేవుని ఉద్దేశాలు తెలుసుకోవడానికి ఇంకా దేవుని అడుగు. ఆయన స్పష్టపరుస్తాడు, అవగాహన కలిగిస్తాడు. ఆయన మార్గం తెరిస్తే, ఆ మార్గంలో వెళ్లడానికి ఉన్న అడ్డంకులు పెద్ద ఆటంకాలు కావు. ఆయన ఆ మార్గాన్ని సరాళం చేస్తాడు అని చెప్తూ చాలా విషయాలు మాట్లాడాడు. ప్రార్థన చేసాడు. సరే ఊరెళ్ళి రా తమ్ముడూ తర్వాత మాట్లాడుకుందాం. ఇంట్లో

వారితో ఎంజాయ్ చేసిరా అంటూ బాయ్ చెప్పి వెళ్ళిపోయాడు. మనస్సు తేలిక పడినట్లయ్యింది.

బస్సు దిగి తలవంచుకొని ఇంటివైపు నడుస్తున్నా. రాత్రి బస్సు ప్రయాణంలో నేను విన్న ఆడియో విషయాలు బ్రురలో తిరుగుతున్నాయి. ఎవరు పోస్ట్ చేసారో కాని బిబియస్ గ్రూప్‌లో శ్యాం కమలేషన్ అంకుల్ 'మిషన్స్ టాపిక్', ట్రాన్స్‌లేషన్ జాన్ విక్టర్ అంకుల్... వింటుంటే మళ్ళీ మళ్ళీ వినాలనిపించేంతగా బావుంది ఆ వర్తమానం. గొప్ప మిషనరీ బోధకుడు. భారత దేశపు నలుమూలల కొండ కోనల్లోకి సైతం సువార్తను చేరవేయాలనే ఆశతో, ఆరాటంతో దేవుని ప్రేరణ వల్ల 'ఫ్రెండ్స్ మిషనరీ ప్రేయర్ బ్యాండ్' ని స్థాపించి ఎంతో కృషిచేసారు. గడచిన దశాబ్దాల్లో ఎంతో మంది యువకులను, సేవకులను, కాపరులను, క్రైస్తవ నాయకులను ప్రోత్సహిస్తూ వారికి స్ఫూర్తిగా నిలిచారు. అలాంటి గొప్ప నాయకులు ఇకలేరు అని తలచుకుంటేనే కళ్ళల్లో కన్నీరు ఉబికింది. ఈ మధ్య కాలం ఎంతోమంది గొప్ప నాయకులు, సేవకులు, మిషనరీలు దేవుని పిలుపునందుకొని వెళ్ళిపోయారు. వారి కృషి, శ్రమకు విశ్రాంతినిస్తూ ఆయనే వారిని ఆహ్వానించాడు. వారు చేయగా మిగిలిన పనిని ఇక్కడ ఉన్నవారు చేయాలని లోపల ఆత్మ దేవుడు బోధిస్తున్నాడు. దేవా... నన్ను సిద్ధపరుచు. అనుకోకుండానే నా పెదాలు కదిలాయి. ఇలా ఆలోచిస్తూ నడుస్తున్న నాకు ఒక బైక్ హారన్ చేస్తూ నా ప్రక్కగా ఆగగానే నా ఆలోచనలకుఅంతరాయం కలిగింది. ఏంటి నాన్న బాగున్నావా? అన్నాడు డాడి. బండి ఎక్కు ఇంటికి వెళ్దాం అన్నాడు. రెండు రోజులు ఎంతో ఆనందంగా గడిచాయి. ఎప్పుడు చెప్పినట్లు చెప్పవలసిన జాగ్రత్తలన్ని చెప్పి బస్సెకించాడు నాన్న. బాగ చదువుకొని మంచి ఉద్యోగం చేయాలి. చెల్లిని నువ్వే చూసుకోవాలి రా అని అమ్మ మళ్ళీ గుర్తు చేసి పంపింది.

బస్సు ప్రయాణంలో ప్రయాణికుల సౌకర్యార్థం ప్లే చేసే అసభ్యకర సినిమాలు చూడకుండా మంచి వర్తమానాలు, పాటలు వినడం నాకలవాటు. శ్యాం కమలేషన్ గారి వర్తమానం మళ్ళీ వినాలనిపించింది. వింటుంటే దేవుడే నాతో మాట్లాడుతున్నాడేమోనని అనిపించింది.

"పేతురు నీవు నన్ను ప్రేమిస్తునావా?

నా గొర్రెలను మేపుము...

అన్నిటికంటె నన్ను ఎక్కువగా నన్ను ప్రేమిస్తున్నావా?

నా గొర్రెలను కాయుము

చదువు... ఉద్యోగం... కుటుంబ బాధ్యతలు... వీటన్నిటికంటే

నన్ను ఎక్కువగా ప్రేమిస్తున్నావా? అయితే

నా గొర్రెలను కాయుము...

అవి కాపరి లేని గొర్రెలుగా వేసారి ఉన్నాయి.

ఆ మాటలు ఎవరితో అంటున్నాడో తెలుసా? సిలువ శక్తిని అర్థం చేసుకోలేక ఈ సిలువ శ్రమలు నీకు దూరమగును గాక అని పలికిన పేతురుతో... క్రీస్తు ఎవరో నాకు తెలియదని బొంకిన పేతురుతో... ఆయనతో తిరిగిన రోజులను, ఆయన బోధలను, ఆయన శక్తిని మరచి తిరిగి చేపలు పట్టడానికి వెళ్ళిన పేతురుతో అంటున్నాడు. నీవు నన్ను ప్రేమిస్తున్నావా? నిన్ను మనుష్యలు పట్టు జాలరిగా చేస్తాను.

పేతురు నీ వైఫల్యాల కంటే నన్ను ఎక్కువగా ప్రేమిస్తున్నావా? దేవుడు పేతురుతో కాదు... నిజంగా నాతోనే... నాతోనే మాట్లాడుతున్నాడు.

నీవు మనుష్యల సంగతులనే తలంచుచున్నావు

దేవుని సంగతులను తలంపకయున్నావు అని పేతురుతో చెప్పి

" ఎవడైనను నన్ను వెంబడింపగోరిన యెడల

తన్ను తాను ఉపేక్షించుకొని... తన సిలువను ఎత్తుకొని వెంబడించవలెను" (మత్తయి 16:24).

నాకంటె తన తల్లినైనను...తండ్రినైనను ప్రేమించువాడు నాకు పాత్రుడు కానేరడు...

ఇలా విన్న, చదివిన విషయాలు ఒక్కొకటి గుర్తుకొస్తున్నాయి.

"నేను ఆయనను ప్రేమిస్తున్నాను అనే దానికి కొలబద్ద ఏమిటి?

ప్రేమకు కొలబద్ద ప్రేమను చూపించడమే"

నా పట్ల ఆయన ప్రణాళికకూ, ఉద్దేశాలకు విధేయత చూపించడమే నా కర్తవ్యం.

నేను ఎవనిని పంపెదను... మా నిమిత్తం ఎవడు పోవును?

నేను... చిత్తగించుము నేనున్నాను నన్ను పంపుము ప్రభువా

మళ్ళీ మౌనంగా కదిలాయి నా పెదాలు... కన్నీళ్ళతో నిండాయి నా కన్నులు •

దేవా! నన్నెక్కడికి పంపుతావు?
నీళ్లు లేని ఎడారికా?
ఉవ్వెత్తున ఎగిసే సాగరానికా?
అది మల మల మాడ్చే ఎండైన సరే,
నిలువున ముంచెత్తే కెరటమైనా సరే,
నేనున్నాను ప్రభువా! నన్ను పంపు.

దేవా! నన్నెక్కడికి పంపుతావు?
మంచుతో నిండిన పర్వతాలకా?
గల గల ప్రవహించే లోయల్లోకా?
నేనెక్కడికి వెళ్ళినా సరే.
నేనున్నాను అని పలికే నువ్వున్నావు ప్రభువా, నన్ను పంపు
అని కళ్ళు మూసుకొని ప్రశాంతంగా ప్రార్థించా.

వి.శ్యామలా కృపారావు, టీచర్ మరియు ఎ.జి.జోన్‌లో గ్రాడ్యుయేట్‌గా ఉంటున్నారు

## పుస్తక సమీక్ష




పుస్తకం పేరు: ప్రార్థన ద్వారా ప్రపంచాన్ని స్పర్శించు

గ్రంథకర్త: వెస్లీ.ఎల్.డ్యూవెల్

పేజీల సంఖ్య: 255

ప్రచురణ: ఆథెన్‌టిక్ బుక్స్ (Authentic Books)

వెల: 89/-

అనువాదం: చోడవరం జేమ్స్ కరుణాకర్

– సి.చిన్న నాగరాజు

నీ, నా ప్రార్థనల ద్వారా ఈ ప్రపంచాన్ని ప్రభావితం చేయగల ఒక అద్భుతమైన ప్రణాళికను దేవుడు కలిగియున్నాడని ఎప్పుడైనా ఆలోచించావా? అలాంటి ఆలోచన చేయకపోతే, ప్రతి క్రైస్తవుడు తప్పక చదవవలసిన పుస్తకం ఇది.

డా.వెస్లీ.ఎల్.డ్యూవెల్ రచించిన "ప్రార్థన ద్వారా ప్రపంచాన్ని స్పర్శించు" అనే ఈ పుస్తకంలో మిషనరీ జీవితాల ఉదాహరణలు, తర్కం దృష్టాంతాలతో ఎంతో చక్కగా వ్రాయబడి చదువరులను ఒప్పించేదిగా ఉంది. ఈ అద్భుతమైన ప్రేరణాత్మక పుస్తకమును మనం చదివినట్లయితే, మరుక్షణమే ప్రార్థన ద్వారా ప్రపంచాన్ని స్పర్శించగలమని నేను భావిస్తున్నాను. ఈ పుస్తకంలో 34 అధ్యాయాలున్నాయి. అయితే ప్రతి అధ్యాయంలో దేవుని నడిపింపును నేను చూడగలిగాను. ప్రార్థన పట్ల ఆయనకున్న లోతైన ఆశ, ప్రార్థన ద్వారా కలిగే సంతృప్తి, సమాధానం చాలా చక్కగా వివరించారు. దేవుడు నీతో సంభాషించనంత బిజీగా లేడు. నీకు జవాబు ఇచ్చేందుకు ఆయన ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నాడు అని నాతో మాట్లాడినాడు. సాధు సుందర్‌సింగ్ జీవితం గురించిన వివరణ నన్ను ఎంతగానో సవాలు చేసినది. ఏ విషయంలోనూ భయపడకూడదు. భయం నిన్ను దేవుని చిత్తం నుండి ప్రక్కకు నెడుతుంది.

తొందర పాటులో ఒక నిర్ణయానికి రావద్దు. నీకు తెలియకుండానే, నీ ప్రమేయం లేకుండానే ఆయన నడిపిస్తాడు అని నాతో మాట్లాడినది. ఈ లోకం నరకానికి పరుగులు తీస్తుండగా చూస్తూ మౌనంగా ఉండడం గొప్ప ఆత్మీయ నేరం. ఇతరుల కొరకు కార్చిన ఒక కన్నీటి చుక్కను కార్చినా కూడా దేవుడు మరచిపోడు. వాటిని తన గ్రంథంలో వ్రాస్తాడు. ఏమాత్రం వ్యర్థంగా పోనీయడు. కన్నీటి ప్రార్థన అత్యంత శక్తివంతమైనది అని నాతో ఈ పుస్తకం మాట్లాడినది. "దేవుడు తాను ఏర్పరచుకొనినవారు దివారాత్రులు తన్నుగూర్చి మొఱ్ఱపెట్టుకొనుచుండగా వారికి న్యాయము తీర్చడా? ఆయన వారికి త్వరగా న్యాయము తీర్చును" అని దేవుడు నాతో మాట్లాడినాడు (లూకా 18:7,8). ఆత్మీయ సోమరితనానికి దేవుడు ఏమాత్రం చోటివ్వడు. నిజాయితీగా, ధైర్యంతో, పట్టుదలతో చేసే ప్రార్థననూ దేవుడు గౌరవిస్తాడు.



**నిమిషాన్ని తక్కువ చేసి చూడకు...**
**ప్రతి నిమిషానికి అరవై సెకండ్లున్నాయి**
**ఒడిసి పట్టుకుంటే, నీవు దాన్ని వాడుకోగలవు**
**దాన్ని వృథా చేయకు, దుర్వినియోగం కూడా చేయకు**
**ఆ చిన్న నిమిషంలో నీవు చేసే ప్రార్థనకు ఉంది అనంతమైన విలువ!**

'తిరిగి జన్మించిన ఇవాంజలికల్స్' మని చెప్పుకునే మనలాంటి వేలమంది మన విద్యా వ్యవస్థలో గాని, మన ప్రభుత్వ వ్యవస్థలో గాని, మన సమాజ వ్యవస్థలో గాని ఎలాంటి మార్పు తీసుకురాలేక పోతున్నారు. దేవుని గురించి అవగాహన, ఆయనను తెలుసుకోవాలన్న ఆశ మన యవ్వనస్తులలో అంతరించి పోతుంది. యు.ఇ.యస్.ఐ కుటుంబ సభ్యులంగా మనమంతా దేవుని వైపు తిరుగవలసిన అవసరత ఎంతైనా ఉంది. దేవుడు ఒక నూతన సంస్కరణను ఎప్పుడు పంపిస్తాడు? ఒక గొప్ప మేల్కొలుపును ఆయన ఎప్పుడు అనుగ్రహిస్తాడు? మనమంతా ఒక్కసారిగా దేవుని వైపు తిరిగినప్పుడే! "ప్రార్థన ద్వారా ప్రపంచాన్ని స్పర్శించు" అనే పుస్తకాన్ని చదివి నేను ఎంతో ప్రోత్సహించబడ్డాను. డా.వెస్లీ. ఎల్. డ్యూవెల్ భారతదేశంలో మిషనరీగా, ఓ.ఎం.యస్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడిగా పని చేసారు •

**సి.చిన్న నాగరాజు,** స్టాఫ్, సిద్దిపేట

TREASURER'S REPORT

## కోశాధికారి కలం నుండి.....

**"...తనకు మ్రొక్కుబడి యున్నందున కెంక్రేయలో తల వెండ్రుకలు కత్తిరించుకొని..." (అపొ. కార్య 18:18).**

ప్రియమైన **యు.ఇ.యస్.ఐ-టి.యస్** సభ్యులకు, ప్రభుక్రీస్తు నామంలో శుభములు.

అపొస్తలుడైన పౌలు సిరియా వెళ్లక ముందు కొంతకాలం కొరింథులో ఉన్నాడు. ఆ సమయంలో దేవుని యెదుట తన మ్రొక్కుబడిని చెల్లించినట్లుగా చూస్తాం, ఆ మ్రొక్కుబడి ఎందుకు, ఎప్పుడు చేసుకున్నాడో వ్రాయబడలేదు కానీ ఏమాత్రం తప్పిపోకుండా దానిని తీర్చుకున్నాడు. అదేవిధంగా మనం కూడా అనేక నిర్ణయాలు దేవునిని సన్నిధిలో తీసుకుంటాం కానీ వాటిని నెరవేర్చుకునే అవకాశం వచ్చినా వదిలి వేసుకుంటాం. ఆ తరువాత విచారిస్తాం. అలాగే, చాల సందర్భాలలో దేవుని పని విషయంలో మనం మ్రొక్కుబడి చేసుకుంటాం. దేవుని వద్దనుండి ప్రతిఫలం పొంది, మ్రొక్కు తీర్చుకొనే అవకాశం వచ్చినా కూడా వాయిదా వేస్తుంటాం. మ్రొక్కుబడి చెల్లించకుండా వాయిదా వేస్తే, దేవుని పనికి మనం ఇవ్వాలనుకున్న ధనాన్ని కాని, వస్తువులను కాని ఇవ్వలేకపోవచ్చు. మ్రొక్కుబడిని తీర్చుకోలేని వారంగా మిగిలిపోతాం. కాలక్రమేణ మర్చిపోయిన సందర్భాలు కూడా ఎన్నో ఉంటాయి. కానీ దేవుని సన్నిధిలో మ్రొక్కుబడులు తీర్చుకున్నప్పుడు దాని ఫలాలు మనం ఊహించిన దానికంటే గొప్పగా ఉంటాయి అని లేఖనాలలో పలు సందర్భాలను చూస్తాం. "సణుగుకొనకయు బలవంతముగా కాకయు ప్రతివాడును తన హృదయములో నిశ్చయించుకొనిన ప్రకారము ఇయ్యవలెను; దేవుడు ఉత్సాహముగా ఇచ్చువానిని ప్రేమించును" (2 కొరింథీ 9:7). సంతోషంగా ఆయన పనిలో పాలు పంచుకొందాం, అది మనకివ్వబడిన గొప్ప భాగ్యం!

**స్తుతించండి**

1. స్టాఫ్‌కు సకాలములో 100% జీతములు ఇవ్వగలిగిన దాన్ని బట్టి
2. క్రొత్తగా చేరిన స్టాఫ్‌కు హెల్త్ ఇన్సూరెన్స్ తీసుకోగలిగిన దాన్ని బట్టి

**ప్రార్థించండి**

1. ప్రతి నెల బడ్జెట్ రూ. 7.7 లక్షల కొరకు
2. స్టేట్ ఆఫీస్‌ను మన స్టడీ సెంటర్ ప్రాంగణంలోనికి మార్చడానికి ఏర్పాటుచేయవలసిన వసతుల గురించి
3. స్టడీ సెంటర్ నిర్మాణ పనులు పూర్తి చేయడానికి కావలసిన రూ. 25,00,000 కొరకు
4. 100 కె.వి ఎలక్ట్రికల్ ట్రాన్స్ఫార్మర్ పనులు సకాలంలో పూర్తి చేయుటకు
5. 2020-21 ఆర్థిక సంవత్సరమును మిగులుతో ముగించులాగున

**ప్రశ్న:** స్టడీ సెంటర్ నిర్మాణమునకు దశలవారీగా కాంట్రిబ్యూట్ చేయాలని మా కుటుంబం / నేను నిర్ణయించుకున్నాం. కాంట్రిబ్యూట్ చేయుటకు ఇది సరైన సమయమేనా?

**జవాబు:** మే 2021 మాసం నుండి మన విద్యార్థులకు అనేక కార్యక్రమాలు భౌతికంగా స్టడీ సెంటర్‌లో జరగబోతున్నాయి, ప్రస్తుతం జరుగుతున్న స్టడీ సెంటర్ నిర్మాణమునకు ఎంతో అవసరత ఉన్నది. కాబట్టి ప్రార్థన పూర్వకంగా, దేవుడు మిమ్మల్ని ప్రేరేపించిన కొలది తప్పక కాంట్రిబ్యూట్ చేయగలరు.

ఇట్లు
క్రీస్తులో మీ సహోదరుడు
[signature]
డి.అనీల్ కుమార్


| UESI - TS MONTHLY REQUIREMENT - Rs. 7.7 Lacs. | | | |
|---|---|---|---|
| Feb-21 | | | |
| **RECEIPTS** | **Rs.** | **PAYMENTS** | **Rs.** |
| General Contribution | 5,65,887.00 | Field Staff Salaries | 4,47,933.45 |
| Staff Support | 65,500.00 | Office Staff Salaries | 89,309.32 |
| Deficit | 30,210.57 | Gratuity Fund | 13,429.60 |
| | | Health Insurance | 37,692.00 |
| | | Office Rent | 13,000.00 |
| | | Repairs & Maintenance | 16,233.20 |
| | | UESI | 25,000.00 |
| | | NEGF | 3,000.00 |
| | | Bihar State Support | 16,000.00 |
| **Total** | **6,61,597.57** | **Total** | **6,61,597.57** |
| | | | |
| UESI (Support from EGF's) | 1,90,100.00 | UESI | 1,90,100.00 |

# మార్చి‘21 పజిల్

## యెహోషువ (13-19 అధ్యాయాలు)

**అడ్డం:**

1. ఏ దేశము తక్కిన మనష్షీయులకు స్వాస్థ్యమాయెను?
5. ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవాను కాలేబు ఎలా అనుసరించాడు?
6. కాలేబు సహోదరుడు ఎవరు?
8. సోదెగాడునైన బెయోరు కుమారుని పేరు ఏమిటి? (కుడి నుండి)
9. ఎవరెవరు తూర్పు దిక్కున యొర్దాను అవతల మోషే వారికిచ్చిన స్వాస్థ్యములు పొందిరి? (క్రింద)
11. ఆరవవంతు చీటి ఎవరిపక్షంగా వచ్చింది? (కుడి నుండి)
12. దేశ వివరమును వ్రాయుటకు వెళ్ళిన వారి కొరకు యెహోషువ ఎక్కడ యెహోవా సన్నిధిని వంతు చీట్లు వేయించాడు?



**నిలువు:**

1. అదుమ్మీము నెక్కు చోటికి ఎదురుగా నున్న ప్రాంతం ఏమిటి?
2. యెహోవాకు లేవీయులు ఏమీ చేయడం వారికి స్వాస్థ్యము?
3. ఇశ్రాయేలీయులలో స్వాస్థ్యములు పొందని గోత్రములు ఎన్ని?
4. యోసేపు పెద్ద కుమారుడు ఎవరు?
6. ఇశ్రాయేలీయులు బలవంతులైన తరువాత వారు ఎవరిచేత వెట్టి పనులు చేయించుకున్నారు?
7. ఎవరి పక్షంగా ఏడవవంతు చీటి వచ్చింది?
10. యెహోషువ వంతు చీట్ల ప్రకారం రెండవ వంతు చీటి ఎవరి పక్షముగా వచ్చింది? (క్రింద నుండి)

– డి.రాము,
లెక్చరర్, టి.ఎస్ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్
మరియు కరీంనగర్ డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్

✵ ✵ ✵ ✵ ✵ ✵ ✵ ✵ ✵ ✵ ✵ ✵ ✵ ✵

# ఫిబ్రవరి‘21 పజిల్ జవాబులు

## యెహోషువ (7- 12 అధ్యాయాలు)

**విజేత**

1. పి. రాణి జగదీష్, మిర్యాలగూడ

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 హో | హా | ము | | | | | 2 యె | హో | షు | 3 వ |
| యి | | | | | | | హో | | | డ |
| | 4 శా | ప | గ్ర | స్తు | లై | న | వా | రు | | గం |
| | | | | | | | ని | | | డ్లు |
| | | 5 సీ | | | | | బం | | | |
| | | 6 హో | రా | ము | | 7 బా | ధ | లో | య | |
| 8 అ | ర్నో | ను | | | 9 హి | | న | | | 10 దో |
| య్యా | | | | | వ్వీ | | | 11 యా | షా | రు |
| లో | | | 12 ము | ర్థ | యు | | | | | |
| 13 ను | కా | ఆ | | | 14 బ | వే | ది | ప్ప | ము | |

Edited Printed and Published by Mr. Sudhir Kumar Gaddam for UESI-TS Publication Trust, Flat No.107, Archana Enclave, Near Mahindra Hills Cross Road, East Marredpally, Secunderabad-500026 and Printed at Marvellous Printers, Nallakunta, Hyderabad.